ఏలూరు **ఉష్ణోగ్రతలు**
గరిష్ఠం : 33.0
కనిష్ఠం : 25.0

ఏబీవీపీలో పనిచెయ్యలేదనే బాధ ఉంది..

- కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

■ లోపలి పేజీలో..

58 సొసైటీలకు త్రిసభ్య కమిటీలు

- ఇప్పటి వరకు 112 సొసైటీలకు పూర్తి
- ఇంకా ప్రకటించాల్సినవి 46

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీల ఏర్పాటు ప్రక్రియ సాగుతోంది. మూడో విడతలో ఆదివారం 58 సంఘాలకు కమిటీలను సహకార శాఖ ఉన్నతాధికారులు ప్రకటించారు. ఈ కమిటీల్లో ఏలూరు, కైకలూరు మినహా మిగిలిన ఐదు నియోజకవర్గాల్లోని సంఘాలే ఎక్కువ ఉండడం విశేషం. జిల్లావ్యాప్తంగా 158 సంఘాలుండగా ఇప్పటి వరకు గత రెండు విడతలుగా కేవలం 54 కమిటీలను ప్రకటించగా ఆదివారం ప్రకటించిన వాటితో కలిపి 112 కమిటీల ఏర్పాటు పూర్తి చేశారు. 46 సంఘాలకు కమిటీలను నియమించాల్సి ఉందని, త్వరలో వీటికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తుందని జిల్లా సహకార అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్ తెలిపారు.

సొసైటీ పేరు	త్రిసభ్య కమిటీ చైర్మన్	సభ్యులు
గుండుగొలను	శిరిబత్తిన సత్యనారాయణ	బాలే మురళీకృష్ణ, ఎం సాయిమురళీకృష్ణ,
గాలాయగూడెం	పూజారి వెంకటరత్నం	అక్కినేని కుచేంద్ర, మండూరి బుజ్జిగోపాల్
జోగన్నపాలెం	డాక్టర్ పసుమర్తి మధు	కామిరెడ్డి ధర్మాచౌదరి, సిరిసోళ్ల రంగారావు
గోగుంట	ఎంవీఎస్‌కుటుంబశాస్త్రి	ఘంటసాల హరిబాబు, వి.రామ్మోహన్‌రావు
పెదపాడు	గారపాటి స్టాలిన్	పిల్లంగోళ్ల సురేష్, ఖండవల్లి గాలేబు,
వట్లూరు	కొమ్మన లక్ష్మణ్‌మోహన్	చౌదాడ బాలమురళీకృష్ణ పురిపాక నాగభూషణం
మొండూరు	కొనకళ్ల శివ	వెలివెల నాగరాజు, బట్టు రాజారావు
విజయరాయి	బొప్పన సుధాకర్	మాణికొండ రాంబాబు, అంబటి సూర్యారావు
అచ్చెయ్యపాలెం	కుంజా రాములమ్మ	రెడ్డి వెంకట్రావు, కారే రామచిలుక
దొరమామిడి	కాకరాల చంద్రశేఖర్	ఉడతా కెఎస్ బాబు, కొమటి పద్మరాజు
బుట్టాయగూడెం	కరాటం ఉమామహేశ్వరరావు	వెలగల శ్రీనివాసరావు, గద్దే శ్రీధర్
గుర్వాయిగూడెం	పారేపల్లి మణిబాబు	ఉండవల్లి కేశవరావు, యడ్ల తేజేశ్వరరావు
జంగారెడ్డిగూడెం	మాణిక్యాల నాగేశ్వరరావు	పాటూరి అంబేద్కర్, కుంచాడ దుర్గావరప్రసాద్
శ్రీనివాసపురం	గంథం గోపాలకృష్ణ	తోముల సత్యనారాయణ,తాళ్లూరి వెంకటేశ్వరరావు
తాడువాయి	కొడవాటి వెంకటశేవ్వరరావు	జుత్తిగ బంగారుబాబు, చక్రి చంద్రరావు
వేగవవరం	ఆలపాటి దుర్గారామ్‌ప్రసాద్	షేక్ ఖాసీమ్ బీ, నులకాని శివరామకృష్ణ
దర్భగూడెం	ఎ.విజయ్‌ప్రసాద్	కోనేటి హనుమంతరావు, సింగలూరి వెంకట రామారావు
బయ్యనగూడెం	మద్దు బాలా నాగేశ్వరరావు	తుమ్మలపల్లి లక్ష్మి, ప్రసన్న అంజలి
దిప్పకాయలపాడు	యనమండల దుర్గామాధురి	తోట కనకారావు, కైకరపు బాబూరావు
కన్నాపురం	మెన్నెలి వీర్రాజు	జాజులశ్రీను, పిరిది నాగరత్నం
కొయ్యలగూడెం	దుగ్గిన రామకృష్ణ(శ్రీను)	చెన్నమశెట్టి సతీష్, మెంటి సాయిభవానీ
రామానుజాపురం	కోనే శ్రీనివాసరావు	మద్దే రాంబాబాబు,నేదునూరి రామలక్ష్మి
కృష్ణారావుపేట	కొంతల బీఎస్ఎస్ఎస్‌వీ ప్రసాద్	ఏవీవీ లక్ష్మీనారాయణ, మిరియాల చంటి
పాత పట్టిసం	నునకాని రాంబాబు	తెలగం శెట్టి నాగేశ్వరరావు, రెడ్డి వెంకటేశ్వరరావు
చింతలపూడి	టి.రామారావు	నందిపాము నాగేశ్వరరావు, చిక్కాల శ్రీనివాసరావు,
యర్రంపల్లి	తాళ్లూరి చంద్రశేఖర్‌రెడ్డి	లక్కపాము వెంకటేష్,బేతు నాగేశ్వరరావు
రాఘవాపురం	మాటూరి వెంకట రామయ్య	తగరం పెదరాములు, తాటిపర్తి చిన్న సత్యనారాయణ
సీతానగరం	ఆది ధర్మారావు	మోటపోతుల వీరాస్వామి, పాములపాటి వినోద్‌కుమార్
జీలకర్రగూడెం	రేగుంట సురేష్	కలతోటి బాబూరావు, నరెడ్ల పుల్లయ్య
తడికలపూడి	తూత బాలాజీకుమార్	జుజ్జూరి మోహన్‌రావు, నున్న సుజాతరావు
ధర్మాజీగూడెం	నిమ్మగడ్డ సుధాకర్	నందిగం కృష్ణప్రసాద్, సాయిల ఏడుకొండలు
కె.గోకవరం	మందలపు లక్ష్మణప్రతాప్	పొన్నుబోయిన వీర్రాజు, తొమండ్రు రవితేజ
లింగపాలెం	మోరంపూడి మల్లిఖార్జునరావు	వలసనల్లి భాస్కరరావు, కాసగాని వెంకటేశ్వరరావు
మఠంగూడెం	గరిమెళ్ల చలపతి	నందేటి మురళీమోహన్,చలమాల రామకృష్ణ
రంగాపురం	ఇనుగంటి దినేష్	చింతపల్లి నాగచింతారావు,ఎర్రా శ్రీను
కె.జగ్గవరం	బొంతు సత్యనారాయణ	పీజేబీ విఘ్నేశ్వరరావు, పొలిమేర వెంకటేశ్వరరావు
మద్యాహ్నపువారిగూడెం	అడపా నాగరాజు	దాసరి నాగదుర్గారావు,ఎం వేణు
మల్లుకుంట	శీలం సాయివినయ్	వై. వెంకటేశ్వరరావు, తలారి ఆంధ్రాబాబు
జంగమగూడెం	వంకాయల హరిబాబు	వల్లభనేని నాగేశ్వరరావు,పొట్లూరి శ్రీనివాసరావు
ఈదులగూడెం	ఈలప్రోలు శ్రీనివాసరావు	గుంటూరు శ్రీనివాసరావు,గూడవల్లి కోటేశ్వరరావు
అడవినెక్కలం	తాటిబోయిన గంగరాజు	మాదు బిక్షం, మండల శివనాగరాజు
నర్సింగపాలెం	పొన్నం వెంకటచంద్రరావు	మండల రవి, పొన్నంపల్లి సుధీర్
ఈదర	కోటగిరి వీజేఆర్ఎంస్ ప్రకాధరావు	సాదం జమలయ్య, బెక్కం శివనాగేశ్వరరావు
ఆగిరిపల్లి	పలగాని గంగాధర్	ఉల్సా మురళి, పసుమర్తి శ్రీనివాసరావు
ముసునూరు	దేవినేని శ్రీధర్	జి.కాటంరాజు, సీహెచ్ లక్ష్మి
చెక్కపల్లి	కాటేపల్లి వెంకటసూర్యప్రసాద్	వేంపాటి శ్రీనివాసరావు, దారా నాగమణి
కొర్లగుంట	పొట్లూరి అనురాధ	ఎన్.సూర్యనారాయణ, అలుగుల సుమలత
చింతవల్లి	బర్మా రమేష్	జె.రంగారావు, పాలేపాము పెంటమ్మ
రమణక్కపేట	రంగు ఆంజనేయులు	పాశం వెంకటేశ్వరరావు, ముళ్లపూడి మల్లేశ్వరి
చాట్రాయి	తుమ్మల రామ్మోహన్‌రావు	కలసాని సత్యనారాయణ, డి జయరాజు
చిన్నమ్మపేట	జి.కుటుంబరావు	ఎస్.అంజిబాబు, కాటూరి విజయ్‌కుమార్
ద్వారకాతిరుమల	పోలిన శ్రీనివాసరావు	లక్కాబత్తుల మహేశ్వరి, చిలుకూరి సూర్యావతి
జి.కొత్తపల్లి	రేగంటి రాంబాబు	కాటూరి స్వర్ణలత, లేగల మహంకాళి,
గుండుగొలనుకుంట	అద్దంకి రామచంద్రశేఖర్	అబ్బూరి శ్రీనివాసరావు, పేరం రజని
రామన్నగూడెం	బొబ్బా వెంకటరామారావు	పెచ్చేటి శోభారాణి, పాకలపాటి వెంకటేశ్వరరావు
తిరుమలాయపాలెం	మసిరెడ్డి శ్రీహరిగంగాధరరావు	పజ్జూరి గంగా మహాలక్ష్మి, ప్రతాపనేని సూర్యారావు
కామవరపుకోట	జి.మాధవరావు	తోటకూర వెంకట్రావు,జున్నుపోయిన నారాయణరావు
గుణ్ణంపల్లి	అక్కిశెట్టి సాయిసుధాకర్	బోళ్ల రెడ్డి సూర్యానారాయణరెడ్డి, పైడిమాల శైలజ

హమ్మయ్య.. లైన్ కదిలింది!



ఏజెన్సీకి మరో మణిహారం. దశాబ్దాల కల నెరవేరబోతోంది. రాష్ట్రప్రభుత్వం చొరవ, కేంద్రం సహకారంతో భద్రాచలం-కొవ్వూరు రైల్వే లైనుకు మరింత కదలిక వచ్చింది. ఈ నూతన మార్గం నిర్మాణానికి అనుగుణంగా డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) సిద్ధమైంది. దాదాపు 70 కిలో మీటర్ల నిడివిన సుమారు రూ.1,695 కోట్ల వ్యయంతో ఈ రైల్వే లైన్‌ను నిర్మించాలని తాజాగా ప్రతిపాదించారు. కొత్త రైల్వేలైన్ నిర్మాణం సాగేలా కేంద్ర, రాష్ట్రాలు మరింత చొరవ తీసుకుంటే ఈ ప్రాంతం భవిష్యత్‌లో సరికొత్త అభివృద్ధికి చేరువ కానుంది.

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైనుకు కొత్తకళ

- తాజాగా సిద్ధమైన డీపీఆర్
- 119 కి.మీ .. రూ.1695 కోట్లు
- కలిసొస్తున్న కూటమి కృషి
- ఏలూరు ఏజెన్సీకి మహద్భాగ్యమే

భద్రాచలం- కొవ్వూరు రైల్వేమార్గం.. అరవై ఏళ్లుగా వినిపిస్తూనే వచ్చింది. విశాఖ నుంచి గూడ్స్ రాకపోకలు అతి తక్కువ దూరంలో హైదరాబాద్ చేరేందుకు అవకాశం ఉన్న ఏకైక మార్గమిదే. దీని కోసం దాదాపు డజను సార్లకు పైగానే సర్వేలు సాగాయి. ప్రతీ ఎన్నికల్లోనూ ఈ రైల్వే మార్గమే అన్ని పార్టీల హామీ అయ్యింది. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా, ఏలూరులో ఎంపీగా ఎవరున్నా, ఈ ప్రాజెక్టు చుట్టూనే అంతా సాగేది. లోక్‌సభ, రాజ్యసభల్లోనూ దాదాపు 35 సార్లకు పైగానే ప్రస్తావనకు వచ్చినా ఏకైక మార్గమిది. అయినా పట్టాలెక్కేందుకు చాన్నాళ్లు అడ్డంకులు తొలగిపోలేదు. ఒకటికి రెండుసార్లు సర్వేలు కొనసాగుతూ వచ్చాయి.

2014-19 మధ్య కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి వ్యయ వాటాను భరించడానికి సిద్ధం అయ్యాయి. ప్రాజెక్టు పూర్తయ్యేందుకు వీలుగా కేంద్ర ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూనే వచ్చింది. ఈలోపే భద్రాచలం- కొత్తగూడెం మధ్య రైల్వే లైన్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం చొరవ చూపింది. సత్తుపల్లి ప్రాంతంలో బొగ్గు గనులు వెలుగులోకి రావడంతో ఈ ప్రాంతంలో రైల్వే అవసరాలు అనివార్యం అయ్యాయి. దీనికి తగ్గట్టుగానే భద్రాచలం నుంచి కొత్తగూడెం వరకు రైల్వే లైను నిర్మాణానికి సింగరేణి యాజమాన్యం రూ.706 కోట్లు తన వాటాగా భరించేందుకు ముందుకొచ్చింది. దీనికి సమాంతరంగా దక్షిణమధ్య రైల్వే మరో రూ.85 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం అయ్యింది. అనుకున్నదీ అనుకున్నట్లుగా సత్తుపల్లి వరకు రైల్వే రాకపోకలు ఆరంభమ య్యాయి. ఇక దీంతో ముందస్తుగా ప్రతిపాదించిన భద్రాచలం- కొవ్వూరు రైల్వే మార్గంలో కొంతభాగం నిర్మాణం పూర్తి అయ్యినట్లైంది. ఈ నేపథ్యంలోనే మిగతా రైల్వే లైను నిర్మాణం ఎప్పుడనేదే అందరి నోట నానుతూ వచ్చింది. బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సైతం ఈ రైల్వే లైను ఎప్పుడు పూర్తి అవుతుందని లోక్‌సభలో ప్రశ్న లేవనెత్తారు. సుమారు 119 కిలోమీటర్ల నిడివిన నిర్మాణానికిగాను రూ.2,155 కోట్లు ఖర్చు అవుతాయని అప్పట్లో రైల్వేమంత్రి సభ సాక్షిగా సమాధానం ఇచ్చారు. వాస్తవానికి ఈ రైల్వే మార్గంలో అవాంతరాలు తరచూ తలెత్తాయి. ఈ మార్గం పూర్తి చేయాల్సిందేనని రాష్ట్రం పదేపదే డిమాండ్ చేస్తూ వచ్చింది. జగన్ ప్రభుత్వ హయాంలో అప్పట్లో వైసీపీ ఎంపీలు చొరవ తీసుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారు.

- ఈ కొత్త రైల్వే మార్గానికి సరైన సమయంలో అనుమతులు లభించేలా ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ ఏడాదిగా కేంద్ర మంత్రులను కలిసిన ప్రతీసారి తన నియోజకవర్గ తరఫున అభ్యర్థిస్తూనే వచ్చారు. ప్రధాని నరేంద్రమోదీతో సహా పలువురు కేంద్రమంత్రులను ఒప్పించడంలో సీఎం చంద్రబాబు కూడా ప్రతిసారి ప్రయత్నిస్తూనే ఉన్నారు. అరవై ఏళ్ల కాలంలో చివరి అంకంగా డీపీఆర్ సిద్ధమైంది. దీనికి ఆమోదముద్ర లభిస్తే రాబోయే మూడేళ్లలోనే కొత్తరైల్వే మార్గం నిర్మాణం కావడం ఖాయంగా కనిపిస్తోంది. దీనికి తోడు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంతో ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంలో కొత్త కళ సంత రించుకోగా అతి త్వరలోనే ఈ మార్గంలో రాకపోకలకు వీలుంది. గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సమాంతరంగానే కొత్త రైల్వే మార్గం నిర్మించనుండడం విశేషం.

ఇప్పుడేం జరగబోతుంది..

2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇంతకు ముందెన్నడు లేని విధంగా రైల్వే లైన్లకు, విస్తరణకు (మిగతా 8వ పేజీలో)

విస్తృతంగా వాహనాల తనిఖీ

ఏలూరు క్రైం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలను నిర్వహించారు. జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకూ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన రహదారి వెంబడి పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి వాహనాల తనిఖీలు చేశారు. వాహనాలకు సరైన రికార్డులు లేని వారికి ఈ-చెలానాలను విధించారు. వాహనదారులకు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మంది తలకు దెబ్బతగిలి ప్రాణాలు కోల్పోతున్నారని అదే హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలు కాపాడుకోవచ్చని సూచించారు. నంబర్ లేని వాహనాలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. మైనర్లకు వాహనాలను ఇస్తే వాహన యజమానులతో పాటు వాహనం నడిపిన మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో అక్రమ మద్యం, మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు రాకుండా కట్టుదిట్టమైన చర్యలుగా ఈ తనిఖీలను కొనసాగించారు. బ్రీత్ ఎనలైజర్లతో వాహనదారులను తనిఖీలు చేశారు.

మద్ది క్షేత్రంలో వైభవంగా హనుమద్ హోమం



హనుమద్ హోమంలో పూజా ద్రవ్యాలు వేస్తున్న ఈవో చందన

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 10 (ఆంధ్ర జ్యోతి): గుర్వాయి గూడెం మద్ది ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం హనుమద్ హోమాన్ని ఆలయ అర్చకులు, వేద పండి తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈ ఆదివారం నుంచి ప్రతీ ఆదివారం ఆలయంలో హనుమద్ హోమం భక్తులకు ఆర్జిత సేవగా నిర్ణయించామని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఈవో ఆర్‌వి.చందన కోరారు.



దొంగ మస్తర్లకు చెక్!

- నేటి నుంచి ముఖ ఆధారిత హాజరు
- ఏఐ సాయంతో ఉపాధి అక్రమాలకు అడ్డుకట్ట
- జిల్లాలో ఉపాధి కూలీలు 5.57 లక్షల మంది

ఏలూరు రూరల్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో దొంగమస్తర్లకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రవేశ పెట్టింది. సోమవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ఏఐ ముఖ ఆధారిత హాజరు అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు క్షేత్రస్థాయిలో పది మంది పనిచేస్తుంటే 50 మందికి మస్తర్లు వేసి నిధులు పక్కదారి పట్టించేవారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పట్టించుకునేవారు కాదు. ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టేందుకు నేషనల్ మస్తర్ మోనటరింగ్ సిస్టం (ఎన్ఎంఎంఎస్) ఆధ్వర్యంలో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞాన ప్రక్రియ అందుబాటులోకి రానుంది.

ముఖ ఆధారిత హాజరు ఇలా..

జిల్లాలో 27 మండలల పరిధిలో మొత్తం 3.77 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో 5.57 లక్షల మంది ఉపాధి కూలీ పనులు నిర్వహిస్తున్నారు. వీరందరికీ ముఖ ఆధారిత హాజరు విధానంలో కూలీల ఫొటో మొబైల్‌లో ముందుగా తీసి ఎన్ఎంఎంఎస్ అప్‌లోడ్ చేస్తారు. ఉదయం, సాయంత్రం పని ప్రదేశంలో కూలీ ఫొటోలు అప్‌లోడ్ చేస్తారు. ఒకరి తరఫున మరొకరు హాజరైతే ఫొటోలను యాప్ అనుమతించదు. ఒకే పేరుతో మూడు, నాలుగు చోట్ల వేర్వేరు పేర్లతో హాజరైనా కుదరదు. క్షేత్రస్థాయిలో తప్పుడు మస్తర్లు వేయడానికి వీలుపడదు.

గతంలో భారీ అవకతవకలు

జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద గత ఐదేళ్లలో దాదాపు రూ.10 కోట్లు మేర అవకతవకలు జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీకి చెందిన గ్రామస్థాయి నేతలు, క్షేత్రస్థాయి సిబ్బంది కుమ్మక్కై దొంగ మస్తర్లు ద్వారా దోచేశారు. ఇలాంటి అక్రమాలను కట్టడి చేసేందుకు ముఖ హాజరు ఉపయోగపడుతుందని, దీనిపై ఉపాధి హామీ సిబ్బందికి ఇటీవల శిక్షణ ఇచ్చారు.

మహిళలకు అండగా..


మెప్మా కార్యాలయం

- డ్వాక్రా మహిళల ఉన్నతికి టీడీపీ ప్రభుత్వం వినూత్న పథకాల అమలు
- ఆర్థిక అభ్యున్నతే లక్ష్యం

ఏలూరు టూటౌన్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా మహిళలు ఆర్థికంగా, వ్యాపార రంగంలో ఎదగడానికి టీడీపీ ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలతో ముందు కెళ్తోంది. నూతన ప్రాజెక్టుల ద్వారా మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంతో పాటు వారి కుటుం బాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఏలూరు నగర పాలక సంస్థతో పాటు చింతలపూడి, జంగారెడ్డిగూడెం, నూజివీడు, మునిసిపాలిటీల్లో 7,783 స్వయం సహాయక సంఘాలు ఉండగా వీటిలో 81,621 మంది సభ్యులు ఉన్నారు. ఏలూరు నగర పాలక సంస్థలో 5,181 గ్రూపులుండగా 54,550 మంది, చింతలపూడిలో 623 గ్రూపులు, 6,321 మంది, జంగారెడ్డిగూడెంలో 967 గ్రూపులు, 10,480 మంది, నూజివీడు 1,012 గ్రూపులుండగా 10,270 మంది సభ్యులున్నారు. 2014 - 19 మధ్య టీడీపీ అధికారంలో ఉండగా డ్వాక్రా గ్రూపులకు రుణాలు అందించి వారి ఆర్థిక పరిపుష్టికి తోడ్పడింది. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం నవరత్నాల పేరుతో డ్వాక్రా గ్రూపులకు కొత్తపథకాలు ఇవ్వకపోగా టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలన్నింటిని ఆపివేసింది. డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎంతో నష్టపోయారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కొత్తగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది.

డిజిటల్ లక్ష్మి పథకం

డిజిటల్ రంగంలో సాధికారిత లక్ష్యంగా డిజిటల్ లక్ష్మి పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా రూ.రెండు లక్షల వరకు డ్వాక్రా మహిళలకు రుణాలు ఇచ్చేలా రూపకల్పన చేసింది. డిజిటల్ లక్ష్మి కామన్ సర్వీస్ సెంటర్లు (డీసీఎస్‌సీ) పేరిట నూతన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సెంటర్ల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పొందడంతో పాటు పారిశ్రామిక వేత్తలుగా రాణించే అవకాశం ఉంది. స్వయం సహాయక సంఘంలో కనీసం మూడేళ్ల క్రితం చేరి ఉండాలి. 21నుంచి 40 ఏళ్లలోపు వయసు, డిగ్రీ చదివి, స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండాలి. ఆధార్ కార్డు స్థానిక అడ్రస్సుతో కలిగి ఉండాలి. దరఖాస్తులు పూర్తిస్థాయి పరిశీలన అనంతరం అర్హులను ఎంపిక చేస్తారు. ఈ-సేవా కేంద్రాల మాదిరిగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డిజిటల్ లక్ష్మి సెంటర్లు ఏర్పాటు చేస్తారు. ఈ కేంద్రాల ద్వారా పౌరులకు మీసేవ, పాన్‌కార్డు, పింఛన్లు, క్యాస్ట్ సర్టిఫికేట్లు, విద్యా సంబధిత సర్టిఫికేట్లు, రేషన్ సంబంధిత సేవలు అందిస్తారు. దీని ద్వారా నెలకు సుమారు రూ.30 వేలు డ్వాక్రా మహిళలు సంపాదించుకునే అవకాశం ఉంది.జిల్లాలో 245 డిజిటల్ లక్ష్మి సెంటర్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 226 సెంటర్లను గుర్తించారు. వీటిలో నూజివీడులో 35 సెంటర్లకు 32, ఏలూరు 159 సెంటర్లకు 144, జంగారెడ్డిగూడెం 34 సెంటర్లకు 34, చింతలపూడిలో 17 సెంటర్లకు 16 గుర్తించారు. ఈ కేంద్రాలను ఈనెలలోనే ప్రారంభించే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగ మహిళలకు రాపిడ్ వెహికల్స్ (టూవీలర్, ఫోర్ వీలర్) అందించబోతున్నారు. జిల్లాకు ఒక పెట్రోల్ బంకు మంజూరు చేయడానికి ప్రభుత్వం ముందుకొచ్చింది. ఆసక్తిగల మహిళలు ఉంటే వారికి పెట్రోల్ బంకు కేటాయించనున్నారు. ఎన్టీఆర్ విద్యా సంకల్పం పేరుతో శ్రీనిధి బ్యాంకు ద్వారా నాలుగు శాతానికే రూ.లక్ష వరకు రుణం ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించింది.

మహిళా వీధి వ్యాపారులకు రుణాలు

మహిళా వీధి వ్యాపారులకు ఉపాధి అవకాశాలు కల్పించి వీరికి బ్యాంకు లింకేజీ రుణాలు అందించింది. 1,026 సంఘాలు లక్ష్యంగా రుణాలు ఇవ్వడానికి నిర్ణయించగా ఇప్పటి వరకు 375 సంఘాలకు రూ.52.30 కోట్లు రుణాలుగా అందించింది. పీఎం స్వనిధి ద్వారా ఇప్పటి వరకు వీధి వ్యాపారులు 10,785 మందికి రూ.10.79 కోట్లు రుణంగా అందించింది. మరో 5,473 మంది వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసింది.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం నూతన పథకాలు తీసుకొచ్చింది. మహిళలకు సుస్థిర జీవనోపాధి కల్పించడం ద్వారా వారి తలసరి ఆదాయం పెంపొందించడానికి ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది. ఈ అవకాశాలను స్వయం సహాయ సంఘాల మహిళలు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలి. వ్యాపారాభివృద్ధికి మరిన్ని రుణాలు ప్రభుత్వం ఇస్తుంది.

- మాధవీలత, పీడీ మెప్మా


ప్రత్యేక అలంకరణలో పెద్దింటమ్మవారు

పెద్దింటమ్మను దర్శించుకున్న భక్తులు

కైకలూరు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): కొల్లేటికోట పెద్దింటమ్మవారు ఆదివారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. భక్తులు కోళ్ళు, గొర్రెపొట్టేలు మొక్కుబడులుగా చెల్లించుకున్నారు. మహిళలు ఆలయ ఆవరణలో పాల పొంగళ్లను పొంగించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద విశేషపూజలను జరిపారు. ఈవో కూచి పూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తు లకు మంచినీటి సదుపాయాన్ని కల్పించారు.

తల్లిపై కత్తితో కొడుకు దాడి



కొయ్యలగూడెంలో దారుణం

పరారీలో నిందితుడు

■ లోపలి పేజీలో..

క్లాట్ 2026



దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ జాతీయ న్యాయ విశ్వ విద్యాలయాల్లో అందించే అండర్ గ్రాడ్యుయేట్(యూజీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) లా ప్రోగ్రామ్‌లో ప్రవేశాల కోసం 'క్లాట్' నోటిఫికేషన్ వెలువడింది. జాతీయ స్థాయి ఎంట్రెన్స్ ఆధారంగా 'కామన్ లా అడ్మిషన్ టెస్ట్'(క్లాట్)-2026 అడ్మిషన్స్ జరుపుతారు. ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎమ్ ప్రోగ్రామ్‌లో అడ్మిషన్ లభిస్తుంది.

కోర్సులు:

- అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్(ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ లా డిగ్రీ)
- పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్(ఏడాది ఎల్ఎల్ఎం డిగ్రీ)

అర్హతలు: అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు కనీసం 45 శాతం మార్కులతో ఇంటర్ పూర్తి చేసి ఉండాలి. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు చేయాలనుకునే విద్యార్థులు కనీసం 50 శాతం మార్కులతో ఎల్ఎల్‌బీ పాసై ఉండాలి.
చివరి తేదీ: 2025 అక్టోబర్ 31
ఎంట్రెన్స్ తేదీ: 2025 డిసెంబర్ 7
వెబ్‌సైట్: consortiumofnlus.ac.in/

ప్రిపరేషన్:

క్లాట్‌కు సిద్ధం కావాలంటే మొదట సిలబస్‌ను అర్థం చేసుకోవాలి. తరువాత ఒక స్టడీ ప్లాన్‌ను తయారు చేసుకుని ముందుకు సాగాలి.. మాక్ టెస్ట్‌లు, గత సంవత్సరం ప్రశ్నపత్రాల ఆధారంగా ప్రిపరేషన్ స్థాయిలను అంచనా వేసుకోవాలి. నిలకడైన ప్రిపరేషన్, చదివిన విషయాలను బాగా ఆకళింపు చేసుకోగలగడం, టైమ్ మేనేజ్‌మెంట్ తదితరాలు విజయానికి దగ్గరి మెట్లు.

సిలబస్, ఎగ్జామ్ ప్యాట్రన్: ఇంగ్లిష్, కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, లీగల్ రీజనింగ్, లాజికల్ రీజనింగ్, క్వాంటిటేటివ్ టెక్నిక్స్ చాప్టర్లలను క్షుణ్ణంగా ప్రాక్టీస్ చేయాలి. ప్రిపరేషన్‌లో రోజు, వారం, నెల వారీ లక్ష్యాలను పెట్టుకోవాలి. క్రమం తప్పకుండా రివైజ్ చేసుకోవాలి.

సెక్షన్ వెయిటేజీ: ప్రతీ సెక్షన్‌లో చాప్టర్ల వెయిటేజీని అర్థం చేసుకోవాలి. దానికి అనుగుణంగా ప్రిపరేషన్ మొదలుపెట్టాలి. సబ్జెక్టుల వారీగా టైమ్‌టేబుల్ పెట్టుకోవాలి. బలహీనంగా ఉన్న వాటిని వదిలేయకుండా, దానిపై దృష్టిపెట్టాలి.

మార్కింగ్ స్కీమ్: క్లాట్‌లో నెగెటివ్ మార్కింగ్ ఉంది. ర్యాండమ్ గెస్ వర్క్ మానేసి, తెలిసిన సమాధానాలు గుర్తించడం మంచిది.

క్లాట్‌లో పాల్గొనే విద్యా సంస్థలు

- నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ(బెంగళూరు)
- నేషనల్ అకాడమి ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆఫ్ లా(నల్సార్-హైదరాబాద్)
- నేషనల్ లా యూనివర్సిటీ(జోధ్‌పూర్)
- నేషనల్ లా ఇన్‌స్టిట్యూట్ యూనివర్సిటీ(ఎన్ఎల్‌యూ-భోపాల్)
- ద వెస్ట్ బెంగాల్ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ జురిడికల్ సైన్సెస్(కోల్‌కతా)
- హిదయతుల్లా నేషనల్ లా యూనివర్సిటీ(రాయ్‌పూర్)
- గుజరాత్ నేషనల్ లా యూనివర్సిటీ(గాంధీనగర్)
- డాక్టర్ రామ్ మనోహర్ లోహియా నేషనల్ లా యూనివ్సటీ (లఖనవ్)
- రాజీవ్ గాంధీ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లా(పటియాలా)
- చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ, పట్నా
- నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్(కోచి)
- నేషనల్ లా యూనివర్సిటీ ఒడిషా(కటక్)
- నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ స్టడీ అండ్ రీసెర్చ్ ఇన్ లా(రాంచీ)
- నేషనల్ లా యూనివర్సిటీ అండ్ జుడీషియల్ అకాడమి(అస్సాం)
- దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ(విశాఖపట్నం)
- ద తమిళనాడు నేషనల్ లా యూనివర్సిటీ(తిరుచిరాపల్లి)
- మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ(ముంబాయి)
- మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ(నాగపూర్)
- మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ(ఔరంగాబాద్)
- హిమాచల్ ప్రదేశ్ నేషనల్ లా యూనివర్సిటీ(సిమ్లా)
- ధర్మశాస్త్ర నేషనల్ లా యూనివర్సిటీ(జబల్‌పూర్)
- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ లా యూనివర్సిటీ(సోనేపత్-హర్యానా)
- నేషనల్ లా యూనివర్సిటీ త్రిపుర(అగర్తల)
- గుజరాత్ నేషనల్ లా యూనివర్సిటీ(సిల్వెస్సా)

(ఇవి కాకుండా దేశ వ్యాప్తంగా ఉన్న పలు ప్రైవేటు కళాశాలలు క్లాట్ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తున్నాయి)

దిక్సూచి

ఎస్‌బీఐలో జూనియర్ అసిస్టెంట్లు

ఖాళీలు 6589

జూనియర్ అసోసియేట్స్(కస్టమర్ సపోర్ట్ అండ్ సేల్స్) ఉద్యోగాల భర్తీకి సంబంధించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను కోరుతోంది. దేశ వ్యాప్తంగా మొత్తం 6589 పోస్టులు ఉన్నాయి.
పోస్ట్‌పేరు: జూనియర్ అసోసియేట్స్(కస్టమర్ సపోర్ట్ అండ్ సేల్స్)
అర్హతలు: గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి. ఫైనలియర్ చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే 2025 డిసెంబర్ 31లోపు గ్రాడ్యుయేషన్ పరీక్ష పాసైనట్లు సర్టిఫికెట్ చూపించాలి.
వయస్సు: 20 నుంచి 28 సంవత్సరాల మధ్యలో ఉండాలి. అంటే 1997 ఏప్రిల్ 2నుంచి 2005 ఏప్రిల్ 1వ తేదీలోపు జన్మించి ఉండాలి. ఓబీసీలకు మూడు సంవత్సరాలు, ఎస్సీ/ఎస్టీలకు ఐదు సంవత్సరాలు, దివ్యాంగులకు కేటగిరీలను అనుసరించి 10 నుంచి 15 సంవత్సరాలు వయస్సులో సడలింపు ఉంటుంది. మాజీ సైనికులకు, ఇతరులకు నిబంధలను అనుసరించి సడలింపు ఉంటుంది.
భాషా ప్రావీణ్యం: దరఖాస్తు చేస్తున్న రాష్ట్రానికి సంబంధించిన భాష రాయడం, చదవడం వచ్చి ఉండాలి. పది, ఇంటర్‌లో ఆ భాష చదివినట్లు సర్టిఫికెట్ చూపించాల్సి ఉంటుంది.
చివరి తేదీ: 2025 ఆగస్టు 26
వెబ్‌సైట్: sbi.co.in/

State Bank of India

వాయుసేనలో అగ్నివీర్

జాబ్ కార్నర్

భారత వాయుసేనలో 'అగ్నివీర్ వాయు' నియామకాల కోసం అవివాహితులైన పురుషుల నుంచి దరఖాస్తులను కోరుతున్నారు. అగ్నివీర్‌గా ఉన్న నాలుగు సంవత్సరాలు వివాహం చేసుకోరాదు. అభ్యర్థి శరీరం మీద ఎలాంటి టాటూలు ఉండకూడదు. ఇది క్రీడా కోటాకు సంబంధించిన నోటిఫికేషన్. రిక్రూట్‌మెంట్ ట్రయల్స్ సెప్టెంబర్ 8 నుంచి 10 వరకు జరుగుతాయి.
అర్హత: మేథ్స్, ఫిజిక్స్‌లతో ఇంటర్ చదివి, కనీసం 50 శాతం మార్కులతో పాసై ఉండాలి. లేదా ఇంజనీరింగ్‌లో డిప్లొమా ఉండాలి. నాన్ సైన్స్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు(పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు). వీటితోపాటు నిర్ణీత శారీరక ప్రమాణాలు, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్స్ ఉండాలి.
వయస్సు: 2025 జనవరి 1 నుంచి 2008 జూలై1 తేదీ మధ్యలో జన్మించి ఉండాలి.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
ఎంపిక: డాక్యుమెంట్ వెరిఫికేషన్, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, స్పోర్ట్స్ నైపుణ్య పరీక్షలు(క్రీడా విభాగాల ప్రకారం), మెడికల్ ఎగ్జామినేషన్ తదితరాలు చూస్తారు.
ట్రయల్స్ వేదిక: తేజస్ క్యాంపస్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్, న్యూఢిల్లీ, లోక్ కల్యాణ్ మార్గ్, న్యూఢిల్లీ
చివరి తేదీ: 2025 ఆగస్టు 20
వెబ్‌సైట్: agnipathvayu.cdac.in/AV/

ఇంజనీరింగ్ డిగ్రీతో ఇండియన్ ఆర్మీలోకి



ఇండియన్ ఆర్మీలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల కోసం షార్ట్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ వెలువడింది. ఈ టెక్నికల్ పోస్టులకు రాత పరీక్ష లేదు. బీటెక్ మార్కులను వడపోసి ఇంటర్వ్యూకు పిలుస్తారు. రెండు దశల్లో, ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఇంటర్వ్యూలో రాణించాలి. ఆ తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉద్యోగంలోకి తీసుకుంటారు. చదువుకున్న బ్రాంచీలో ఉద్యోగం చేయవచ్చు.

ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో 49 వారాలు శిక్షణ ఉంటుంది. ఇది 2026 ఏప్రిల్‌లో మొదలు అవుతుంది. శిక్షణ సమయంలో 56,100 స్టయిపండ్ ఇస్తారు. ఆ తర్వాత 'పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్' పేరుతో మద్రాస్ యూనివర్సిటీ డిగ్రీ ఇస్తుంది. శిక్షణ అనంతరం లెవెల్ 10లో లెఫ్టినెంట్ హోదాలో ఆర్మీలోకి తీసుకుంటారు. అన్నీ కలుపుకుని తొలి నెల నుంచి దాదాపుగా 1.5 లక్షల జీతం వస్తుంది. ఎస్ఎస్‌సీలో పదేళ్ల సర్వీస్ ఉంటుంది. ఆ తర్వాత ఇందులో కొంత మందిని పర్మనెంట్ కమిషన్‌లోకి తీసుకుంటారు. మిగిలిన వారికి మరో నాలుగేళ్ల సర్వీస్ పొడగింపు ఇస్తారు. వీరు రెండేళ్ల అనుభవంతో కెప్టెన్, ఆరేళ్ల అనుభవంతో మేజర్, 13 ఏళ్ల అనుభవంతో లెఫ్టినెంట్ కల్నల్ హోదాకు చేరుకోవచ్చు.
ఖాళీల వివరాలు: మొత్తం 379 ఖాళీలు ఉన్నాయి. ఇందులో పురుషులకు 350, మహిళలకు 29 ఉన్నాయి.(వీటిలో రెండు సైనిక వితంతువులకు కేటాయించారు). పురుషుల పోస్టుల్లో విభాగాల వారీగా చూస్తే సివిల్ 75, కంప్యూటర్ 60, ఎలక్ట్రికల్ 33, ఎలక్ట్రానిక్స్ 64, మెకానికల్ 101, మిగతా బ్రాంచీల్లో 17 ఉన్నాయి. మహిళల పోస్టుల్లో సివిల్ 7, కంప్యూటర్ సైన్స్ 4, ఎలక్ట్రికల్ 3, ఎలక్ట్రానిక్స్6, మెకానికల్ 9 ఉన్నాయి.
విద్యార్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉండాలి. ఫైనలియర్ చదివే విద్యార్థులు కూడా అర్హులే. వారు నిర్ణీత సమయంలో డిగ్రీని సమర్పించాల్సి ఉంటుంది. కంప్యూటర్ సైన్స్ ఖాళీలకు బీటెక్ ఐటీ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.
వయస్సు: 2026 ఏప్రిల్ 1వ తేదీ నాటికి 20 నుంచి 27 ఏళ్ల లోపు ఉండాలి. అంటే 1999 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2006 మార్చి 31 తేదీలోపు జన్మించి ఉండాలి. సైన్య వితంతువుల వయస్సు 35 సంవత్సరాలు దాటి ఉండకూడదు.
చివరి తేదీ: 2025 ఆగస్టు 22 తేదీ
వెబ్‌సైట్: www.joinindianarmy.nic.in

INDIAN ARMY

స్విమ్స్‌లో పీజీ కోర్సులు

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) 2025-26 విద్యా సంవత్సరంలో పీజీ కోర్సుల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

కోర్సుల వివరాలు:

- ఎమ్మెస్సీ నర్సింగ్ (M.Sc. Nursing),
- యం.పి.టి, (M.P.T),
- ఎమ్మెస్సీ అలైడ్ హెల్త్ సైన్సెస్ (M.Sc. Allied Health Sciences)

డయాలసిస్ టెక్నాలజీ, ఎకో కార్డియోగ్రాఫీ, కార్డియాక్ కేత్ టెక్నాలజీ, పెర్ఫ్యూషన్ టెక్నాలజీ, ఎమ్మెస్సీ క్లినికల్ వైరాలజీ (M.Sc. Clinical Virology), ఎమ్మెస్సీ క్లినికల్ సైకాలజీ (M.Sc. Clinical Psychology) - స్పెషలైస్డ్ నర్సింగ్ (Post Basic Diploma in Nursing Programme) మొదలైన కోర్సుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.
వైబ్‌సైట్: https://svimstpt.ap.nic.in

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం

ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్



ఫెడరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులతో ఫిల్మ్ ఛాంబర్ జరిపిన చర్చలు విఫలమవడంతో సినీ కార్మికులు ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 క్రాఫ్ట్స్ విభాగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సెవెన్ ఎకర్స్ వద్ద ఉన్న యూనియన్ కార్యాలయాల నుంచి వెంకటగిరిలోని ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫెడరేషన్ కార్యాలయం వద్ద ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ మీడియాతో మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. 'కొందరికి పెంచి మిగతా వారికి పెంచకపోవడం అన్యాయం. మొదటి ఏడాది 20 శాతం, మరో ఏడాది 10 శాతం పెంచాలని కోరుతున్నాం. దానికి ఛాంబర్ ఒప్పుకోవడం లేదు. వాళ్ల కండీషన్లకు మేము తలొగ్గేది లేదు. షెడ్యూల్‌లో ఉన్న షూటింగ్స్‌కి రెండు రోజుల గడువు ఇస్తున్నాం. ఆ తరవాత షూటింగులన్నీ బంద్ చేస్తాం. మెగాస్టార్ చిరంజీవి టచ్‌లోనే ఉన్నారు. కానీ, మేము ఫిల్మ్ ఛాంబర్ వద్దనే తేల్చుకుంటాం. రెండు రోజుల్లో లేబర్ కమిషనర్‌ను కలుస్తాం. అప్పటికీ మా సమస్య పరిష్కారం కాకపోతే ఛాంబర్‌ను ముట్టడించి నిరాహార దీక్ష చేస్తాం. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పు వచ్చే వరకు ఆయన చిత్రాల షూటింగ్‌లకు హాజరుకాబోము. విశ్వప్రసాద్‌కు చెందిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సినీ కార్మికులకు రూ.90 లక్షల బకాయి ఉంది. ఛాంబర్ నిర్ణయం మేరకే తుది కార్యాచరణ ఉంటుంది' అని వల్లభనేని అనిల్ అన్నారు.
-ఆంధ్రజ్యోతి(యూసుఫ్‌గూడ)

నన్నెవరూ ఆపలేరు

ఎన్టీఆర్



'నందమూరి తారక రామారావు ఆశీస్సులు నా మీద ఉన్నంత కాలం నన్నెవరూ ఆపలేరు. ఎవరేన్ని మాట్లాడుకున్నా.. బొమ్మ అదిరిపోయింది. పండగ చేసుకోండి. సినిమాలో ట్విస్ట్‌లు చాలా ఉన్నాయి. చూసిన తర్వాత మీరు వాటిని బయటపెట్టకండి. ఇది హిందీ చిత్రమే కాదు తెలుగు సినిమా కూడా' అని అన్నారు జూనియర్ ఎన్టీఆర్. హృతిక్ రోషన్‌తో కలసి ఆయన నటించిన తాజా యాక్షన్ థ్రిల్లర్ 'వార్-2'. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మించింది. కియారా అద్వానీ కథానాయిక. సినిమా ఈ నెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ మాట్లాడుతూ 'ఇద్దరు స్టార్స్‌ని పెట్టుకుని అయాన్ ముఖర్జీ మూవీని ఈ స్థాయిలో తీయడం నిజంగా అద్భుతం. 25 ఏళ్ల క్రితం 'కహోనా ప్యార్ హై' చిత్రంలో హృతిక్ డ్యాన్స్ చూసి మైమరచిపోయాను. ఇండియాలో ఉన్న గొప్ప నటుల్లో హృతిక్ ఒకరు. ఆయనతో కలసి డ్యాన్స్ చేయడం నా అదృష్టం. ఇది ఎన్టీఆర్ చేస్తున్న హిందీ మూవీ కాదు, హృతిక్ చేస్తున్న తెలుగు సినిమా కూడా. రామోజీరావు గారు తన బేనర్‌లో నన్ను పరిచయం చేశారు. అప్పుడు అలా మొదలైన నా జర్నీ 25 ఏళ్లు సాగింది' అని అన్నారు. హృతిక్ రోషన్ మాట్లాడుతూ ' తెలుగు ప్రేక్షకుల ప్రేమను మర్చిపోలేను. నేను నటించిన ప్రతి సినిమాను ఆదరించారు. 'వార్-2' కూడా మీకు వినోదాన్ని పంచుతుంది. మేము చాలా కష్టపడి పనిచేశాం. ఈ ప్రయాణంలో తారక్ నుంచి స్ఫూర్తిని పొందాను' అని అన్నారు. చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ మాట్లాడుతూ 'ఇప్పటిదాకా మీరు ట్రైలర్, సాంగ్స్, ఫైట్ సీక్వెన్స్ చూశారు. వీటన్నింటినీ మించిన ఆశ్చర్యం ఈనెల 14న చూడబోతున్నారు. ఆ రోజు మీ స్పందన కోసం ఎదురు చూస్తున్నాను' అని అన్నారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ 'ఈ సినిమా మీకు నచ్చకపోతే ఇంకోసారి మైక్ పట్టుకొని సినిమా చూడండి అని అనను. ఎందుకంటే అంత అద్భుతంగా ఉంటుందీ చిత్రం' అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.

ఒకేసారి ఆరు సినిమాలు ఖరారు



ప్రముఖ నిర్మాణ సంస్థ 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఒకేసారి ఆరు కొత్త సినిమాలకు స్క్రిప్ట్‌లు సిద్ధం చేసింది. ఈ సందర్భంగా నిర్మాతలు విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'వచ్చే రెండేళ్లలో విభిన్న కథలతో ఈ ఆరు సినిమాలను తెరకెక్కించి వరుసగా విడుదల చేస్తాం. ప్రతి సినిమా మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుంది. మంచి క్వాలిటీ కంటెంట్‌తో రూపొందిస్తున్నాం. నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో ప్రకటిస్తాం' అని చెప్పారు.

కథనం భావోద్వేగభరితం



గగన్‌బాబు, కశికా కపూర్ జంటగా ఏకే జంపన్న దర్శకత్వం వహిస్తున్న చిత్రం షూటింగ్ ఆదివారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ముహూర్తపు షాట్‌కు నిర్మాత సాహు గారపాటి క్లాప్ ఇచ్చారు. వివేక్ కూచిభొట్ల కెమెరా స్విచ్చాన్ చేశారు. వీరశంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఇదొక ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ అని జంపన్న చెప్పారు. మా గోల్డెన్ ప్రొడక్షన్స్‌లో వస్తున్న తొలి చిత్రమిది. అద్భుతమైన కథతో తెరకెక్కిస్తున్నాం. ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అని నిర్మాత తోట లక్ష్మీ కోటేశ్వరరావు అన్నారు.

మరొక్కసారి అలరించే ప్రేమకథ



నరేశ్ అగస్త్య, సంజనా సారథి జంటగా నితిన్ లింగుట్ల దర్శకత్వం వహించిన చిత్రం 'మరొక్కసారి'. బి. చంద్రకాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ ఆదివారం విడుదల చేశారు. 'ఓ జంట జీవితంలో జరిగిన అనూహ్య సంఘటనల నేపథ్యంలో ఆహ్లాదకరకమైన ప్రేమకథతో 'మరొక్కసారి' తెరకెక్కించాం. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని మేకర్స్ తెలిపారు.



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ రాఘవేంద్రరెడ్డి

సేంద్రియ ఎరువులతో నేలకు ఆరోగ్యం

తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): సేంద్రియ ఎరువుల వల్ల ఆరోగ్యవంతమైన నేలలు తయారవుతాయని సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పెద్దబాబు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహిస్తున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ సహకారంతో సమగ్ర పోషణ యాజమాన్యంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. మృత్తికా శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.రాఘవేంద్ర రెడ్డి సేంద్రియ ఎరువుల తయారీ విధానం, పచ్చరొట్టె ఎరువుల ఆవశ్యకత నేలల జీవనం వైవిధ్యం అంశంపై వివరించారు.



పోటీలలో ఎంపికైన క్రీడాకారులు

ముగిసిన జిల్లా స్థాయి క్రీడా ఎంపికలు

తణుకు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం తణుకు ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో బ్యాడ్మింటన్, వెయిట్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు ముగిశాయి. పోటీలకు జిల్లాలలోని వివిధ మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులకు జోనల్ స్థాయిలో త్వరలో కాకినాడలో ఎంపికలు జరుగుతాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి మల్లి రాజేష్ చెప్పారు. ముగింపు కార్యక్రమానికి రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ బి.జాన్సన్ విచ్చేశారు.



ప్రధాన రాజగోపుర మెట్లదారిలో భక్తులు.. క్యూలైన్లలో ..

కిటకిటలాడిన చిన వెంకన్న క్షేత్రం

ద్వారకాతిరుమల, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): చిన్నతిరుమలేశుని ఆలయం ఆదివారం భక్తజనులతో పోటెత్తింది. వివాహాలు జరుగుతుండటంతో దాదాపు 15 వేల మంది పైబడి భక్తులు స్వామివారిని దర్శించినట్లు ఆలయవర్గాలు భావిస్తున్నాయి. సెలవుదినం కావడంతో అధిక సంఖ్యలో యాత్రికులు క్షేత్రానికి చేరుకుని క్యూలైన్లలో శ్రీవారి దర్శనం కోసం వేచి చూశారు. దీంతో క్షేత్ర పరిసరాలు సందడిగా మారాయి. స్వామివారి దర్శన అనంతరం అన్నప్రసాద భవనంలో ప్రసాదం స్వీకరించారు.



మహాపూర్ణాహుతి హోమాన్ని జరుపుతున్న అర్చకులు, పండితులు

ముగిసిన శ్రీవారి పవిత్రోత్సవాలు

ద్వారకాతిరుమల, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న స్వామివారి పవిత్రోత్సవాలు ఆదివారం ఉదయం జరిగిన విశేష కార్యక్రమాలతో ముగిశాయి. ఏడాది పొడవునా ఆలయంలో తెలిసీ, తెలియక దొర్లిన తప్పుల ప్రాయఃచిత్తము నిమిత్తం నిర్వహించిన ఈ ఉత్సవాలు నాలుగు రోజులపాటు ఘనంగా జరిగాయి. ఉదయం ఆలయంలో పవిత్రావరోహణ, మహాపూర్ణాహుతి హోమాన్ని, అనంతరం మహదాశీర్వచనం ఆలయ అర్చకులు, పండితులు వైభవతంగా నిర్వహించారు. శ్రీవారి మూలవిరాట్, అలివేలు మంగమ్మ, ఆండాళ్ అమ్మవార్లు, ఉత్సవమూర్తులపై ఉంచిన దివ్యపవిత్రాలను అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో తొలగించారు. అనంతరం వివిధ దినుసులతో మహాపూర్ణాహుతి హోమాన్ని జరిపారు.పవిత్రోత్సవాల సందర్భంగా నాలుగు రోజులుగా నిలిచిన ఆర్జిత సేవలు, నిత్యార్జిత కల్యాణాలు సోమవారం నుంచి పునరుద్ధరిస్తామని ఆలయ ఈవో ఎన్వీ సత్యన్నారాయణ మూర్తి తెలిపారు.

సినీనటుల అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడిగా రాంబాబు



అధ్యక్ష, కార్యదర్శులను అభినందిస్తున్న గౌతంరాజు

ఏలూరు రూరల్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో సినిమా స్టూడియో నిర్మాణం చేస్తే ఆర్టిస్టులకు, కళాకారులకు ఉపాధి దొరుకుతుందని హాస్యనటుడు, సినీనటుల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గౌతం రాజు అన్నారు. అసోసియేషన్ విస్తరణలో భాగంగా ఆదివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సినిమా యాక్టర్స్ అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడుగా విశ్రాంత సబ్ ఇన్‌స్పెక్టర్ విజి రాంబాబు, సెక్రటరీగా నటుడు గణేష్‌లను నియమించారు. గౌతంరాజు మాట్లాడుతూ ఔత్సాహిక కళాకారులను, ఆసక్తి, అనుభవం ఉన్న నటులను ఎంపిక చేసి వారి సంక్షేమం కోసం వెబ్ చానల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాలలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని మంచి నటులను గుర్తించి సినిమాలు, సీరియల్స్‌లో అవకాశాలు కల్పించేలా చూస్తామన్నారు.

మురిపించిన కొత్త అల్లం



హోల్‌సేల్‌గా 10 కిలోలు రూ.310

తాడేపల్లిగూడెం, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): మార్కెట్లో కొత్త అల్లం ముంచెత్తింది. హోల్‌సేల్‌గా 10 కిలోలు రూ.310కి విక్రయిస్తున్నారు. రిటైల్‌గా కిలో రూ.40 నుంచి 50 మధ్య విక్రయిస్తున్నారు. ఇప్పుడు కర్నాటక నుంచి 90 శాతం వరకు కొత్త అల్లం తాడేపల్లిగూడెం మార్కెట్‌కు వస్తున్నది. కర్నాటకలోని షిమోగా, ఆసన్, కాషాల్‌నగర్, ప్రియాపట్నంలో అల్లం ఎక్కువ సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా అల్లం దిగుమతి అవుతోంది. పాత అల్లం కర్నాటక నుంచి వచ్చేది. హోల్‌సేల్‌గా 10 కిలోలు రూ.630, ఒడిశా రకం అల్లం 10 కిలోలు రూ.600కు విక్రయిస్తున్నారు. ఒడిశాలోని కోరాపుట్, చిమ్మిగూడా ప్రాంతాల నుంచి పాత అల్లం ఇక్కడకు సరఫరా అవుతోంది.

తగ్గుతున్న ఉల్లి ధరలు

ఉల్లిధరలు తగ్గుతున్నాయి. ఇప్పుడు ఉల్లి హోల్‌సేల్‌గా 50 కిలోలు రూ. 500 నుంచి రూ.900 సైజును బట్టి అమ్ముతున్నారు. వీటిని రిటైలర్స్ 4 కిలోలు రూ.100, రూ.5 కిలోలు 100, 6 కిలోలు



రూ.100 వంతున అమ్ముతున్నారు. కర్నూలు ఉల్లి ఆగస్టు 15 తరువాత మార్కెట్లోకి రానుంది. అప్పటికి ఉల్లి ధరలు మరింత పతనమవుతాయని వ్యాపారులు చెబుతున్నారు.

తగ్గిన కూరగాయల ధరలు

మార్కెట్లో కూరగాయల ధరలు తగ్గుముఖం పట్టాయి. గత వారంతో పోల్చుకుంటే కిలోకు రూ.10 వంతున తగ్గింది. ప్రధానంగా బెండ గత వారం 40 ఉంటే ఇప్పుడు రూ.30, దొండ కూడా రూ.30, బీరకాయలు రూ.50 చొప్పున విక్రయించారు. తెల్ల, నల్ల వంకాయల ధరలల్లో వ్యత్యాసం లేదు. టమాటా రూ.40-50 మధ్యన, క్యాప్సికం రూ.50, చిక్కుడు రూ.120, గోరు చిక్కుడు రూ.60, కాకర రూ.60, ఆనబకాయ రూ.20-40 మధ్య విక్రయించారు. అయితే దోసకాయల ధర మాత్రం పెరిగింది. గత వారం దోసకాయ కిలో రూ.20 ఉంటే ఈ వారం రూ.40 అమ్మారు.



ఎందుకీ ప్రభుత్వ భవనాలు ?

ఊరుకి దూరంగా నిర్మాణం..
రూ. లక్షల సొమ్ము వృథా

పెంటపాడు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం చేసిన ప్రభుత్వ భవనాలు ఎందుకూ పనికిరాకుండా నిరుపయోగంగా మారుతున్నాయి.దీంతో ప్రభుత్వ సొమ్ము వృథా అవుతోంది. మండలంలోని ప్రత్తిపాడులో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, హెల్త్‌కేర్ సెంటర్‌లను నిర్మాణం చేశారు. దీనికోసం సచివాలా యానికి రూ 43.60 లక్షలు, రైతు భరోసా కేంద్రానికి రూ 21.80 లక్షలు, హెల్త్‌కేర్ సెంటర్‌కు రూ.20.80 లక్షలు వెచ్చించి నూతన భవనాలుగా నిర్మాణాలు చేశారు. మొత్తం మీద మూడు భవనాలకు కలిపి రూ.86.20 లక్షల లను ఖర్చు చేశారు. నిర్మాణం చేశారే తప్ప వినియోగం లోకి మాత్రం తీసుకురాలేదు. ఊరంతా ఒకపక్క ఉంటే ఊరి శివారులో ఎవరూ సంచరించని ప్రదేశంలో ఈ భవనాలను నిర్మాణం చేశారు. భవనాలు కట్టి సంవ త్సరాలు దాటుతుంది. అయినా నేటికి వాడకంలోకి రాలేదు. అంతదూరం అయితే మేం వెళ్ళలేమని ప్రజలు చెబుతున్నారు. నూతన భవనాలు నిర్మాణం చేసినప్పటికి నేటికి ఊరి మధ్యలో ఉండే పాత పంచాయితీలోనే సంబంధిత కార్యాలయాల పనులు కొనసాగిస్తున్నారు. గత వైసీపీ నేతలు కొంత మంది హడావుడిగా భవనాలు నిర్మాణాలు చేశారు. వారి పొలాలు అదే దారిలో ఉండటం వల్ల వారికి ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో ఈ భవనాలు నిర్మాణాలు చేశారంటూ పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని కార్యాలయాలు సరైన వసతులు లేని భవనాలలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇంత సొమ్మును వెచ్చింది ఎవరికి పనికిరాని ప్రాంతంలో ప్రభుత్వ భవనాలు నిర్మాణాలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఈ భవనాలు ఎందుకు పనికి రాకుండా చుట్టుప్రక్కల పిచ్చి మొక్కలు పెరిగిపోయి అధ్వానంగా తయారయ్యాయి. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్నాయి.



ఊరుకి దూరంగా నిర్మించారు



ఈ భవనాలు నిర్మాణం చేసి చాలా కాలం అవుతుంది. అప్పటి నుంచి వాడకంలోకి తీసుకు రాలేదు. ఈ భవనాలు ఊరికి దూరంగా నిర్మించడమే దీనికి ప్రధాన కారణం. పనిమీద వెళ్లాలన్నా చాలాదూరం. అందుకే ప్రస్తుతం పాత భవనంలోనే కార్యాలయాలకు సంబంధించి పనులు జరుగుతున్నాయి. స్థానికులను సంప్రదించకుండా భవన నిర్మాణాలు చేసేశారు.

– మొకమట్ల దానయ్య, ప్రత్తిపాడు

లక్షల సొమ్ము వృథా



ఊరి శివారులో కార్యాలయాలు నిర్మాణం చేశారు. దీని కోసం లక్షలు ఖర్చు చేశారు. సొమ్ము మొత్తం వృథా అయిపోయింది. కార్యాలయాలు కూడా ప్రారంభం కాలేదు. కార్యాలయాలకు రావాలంటే చాలా దూరం. మహిళలు చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. అందుకే ఈ భవనాలు నిరుపయోగంగా మారిపోయాయి. ముందుచూపు లేకుండా నిర్మాణం చేయడమే దీనికి ప్రధాన కారణం

-గాదిన వెంకట రామారావు, ప్రత్తిపాడు



భరతమాత చిత్ర పటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి శ్రీనివాస వర్మ

ఏబీవీపీలో పనిచెయ్యలేదనే బాధ ఉంది..

కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

భీమవరం రూరల్ , ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : ఏబీవీపీ (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్) కేవలం విద్యార్థి సంఘం మాత్రమే కాదు. జాతి నిర్మాణానికి కృషి చేసే గొప్ప సంస్థ అని, ఏబీవీపీలో శిక్షణ పొంది, క్రమశిక్షణతో అనేకమంది కేంద్రమంత్రులుగా, పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా, ఉన్నత పదవులలో ఉన్నారని, విద్యార్థి దశలో ఏబీవీపీలో పనిచేయలేదనే బాధ ఇప్పటికీ ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ రెండు రోజుల పాటు జరుగుతున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఏబీ వీపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన వర్మ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసే సమయంలో ఏబీవీపీ నాయకులతో కలిసి పలు సందర్భాల్లో యువకులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పనిచే శాన న్నారు. అమిత్ షా, అరుణ్ జైట్లీ వంటివారు కూడా ఏబీవీపీ నుంచే వచ్చినవారని గుర్తు చేశారు. జాతి పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించే ఏబీవీపీలో పనిచేసే అవకాశాన్ని ప్రతి ఒక్క కార్యకర్త సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అఖిల భారత మహా సంఘటన మంత్రి బాలకృష్ణ, జాతీయ కార్యదర్శి శ్రావణ రాజ్, దక్షిణ మధ్య క్షేత్రాల సంఘటన మంత్రి శివకుమార్, బీవీపీ రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి, ఏబీవీపీ ప్రాంత సంఘటన కార్యదర్శి సుమన్, ఏబీవీపీ ప్రాంత సహ సంఘటన కార్యదర్శి సుబ్బరాజు, మురళీ కృష్ణంరాజు, జ్వాలా శ్రీనివాస్, కలిదిండి వినోద్ వర్మ, శ్రీమతి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. సుమారు 250 మందికి పైగా ఏబీవీపీ నాయకులు హాజరయ్యారు.

అపుస్మా కార్య నిర్వాహక సమావేశం

ఏలూరురూరల్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): ఏలూరు శ్రీశ్రీ స్కూల్ ఆవరణలో అపుస్మా ఏలూరు జిల్లా కార్యనిర్వాహక కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు.సమా వేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు తులసీదాస్ ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడు జంగా బాలాజీ, అడిషనల్ సెక్రెటరీ ఎంబీఎస్ శర్మ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిభ అవార్డ్‌లు, తల్లికి వందనం ప్రైవేట్ పాఠశాలలకు కూడా వర్తింపజెయ్యడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యాసంస్థల్లో అక్రమ చొరబాటుని నిషేదిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసి బడ్జెట్ పాఠశాలలకు మనోధైర్యం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ నెల



రాష్ట్ర అధ్యక్షుడిని సత్కరిస్తున్న అపుస్మా సభ్యులు

16న చీరాలలో జరిగే అపుస్మా ఎగ్జిక్యూటివ్ సమావేశానికి 500 మంది హాజరవుతారని తెలిపారు. సమావేశంలో ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కుంటున్న సమస్యలను రాష్ట్రప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంబీఎస్ శర్మ తెలిపారు.



వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీం..బీరువా తాళం పగలుకొట్టి ఉన్న దృశ్యం

పెళ్లికెళితే ఇల్లు దోచేశారు..

ఆకివీడు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : ఇంటికి తాళం వేసి బంధువులు పెళ్లికి వెళితే దొంగలు పడి నగదు దోచుకెళ్లిన సంఘటన ఆకివీడులో చోటు చేసుకుంది. ఆకివీడు కాకరపర్తి చెంచయ్య వీధిలో వృద్ధులు పులవర్తి వెంకటేశ్వరరావు, భార్య నివాసముంటున్నారు. ఈనెల 7న ఇంటికి తాళం వేసి నరసాపురం బంధువుల వివాహానికి వెళ్ళారు. పక్కన అద్దెకు ఉంటున్న వ్యక్తి ఫోన్ చేసి ఇంటి తాళం పగలుకొట్టి ఉందని చెప్పడంతో వెంటేనే ఇంటికి వచ్చేశారు. చూసేసరికి బీరువా తాళాలు పగలగొట్టి ఉన్నాయి. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ జగదీశ్వరరావు సిబ్బందితో వెళ్లి ఇంట్లో పరిశీలించారు. వేలిముద్ర నిపుణులు వచ్చి సేకరించారు. రెండు బీరువాలు పగల కొట్టి 9 కాసుల బంగారు వస్తువులు దొంగిలించారని ఏఎస్ఐ బండి సత్యనారాయణ కేసు నమోదు చేశారు.

జంగారెడ్డిగూడెంలో రెండు కాసులు చోరీ

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గుండా బత్తుల వారి వీధిలో తాళం వేసి ఉన్న వగ్గాల శిరీష ఇంటి తాళాలు పగలగొట్టి అల్మరలో పెట్టిన రెండు కాసుల బంగారు ఉంగరం, రూ.మూడు వేల నగదు చోరీ చేసినట్టు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై జబీర్ తెలిపారు. జంగారెడ్డిగూడెం ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న శిరీష ఈనెల ఎనిమిదో తేదీ రాత్రి టి.నర్సాపురం మండలం ప్రకాష్‌నగర్ లోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి 10 తేదీ ఆదివారం ఉదయం ఇంటికి రాగా ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడం చూసి వెంటనే లోపలికి వెళ్లి చూడగా రెండు కాసుల బంగారు ఉంగరం, నగదు పోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మనస్తాపంతో వృద్ధుడి ఆత్మహత్య

ఏలూరు క్రైం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వృద్ధుడికి కాలుకు ఇన్‌ఫెక్షన్ కావడంతో తీసివేయాలని వైద్యులు చెప్పడంతో తీవ్ర మనస్థాపానికి గురై పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏలూరు రూరల్ మండలం మరడాని రంగారావు కాలనీకి చెందిన పిల్లా రంగారావు (67) కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతని కాళ్ళు వాచిపోవడంతో వైద్యుని వద్దకు వెళ్లారు. ఒక కాలు తీసివేయాలని వైద్యులు ఇటీవల చెప్పారు. కాలు తీసివేస్తే కుటుంబానికి మరింత భారం అవుతానని భావించి జీవితంపై విరక్తి చెందిన ఈనెల 9వ తేదీ రాత్రి పురుగుమందు తాగాడు. ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

క్రైం కార్నర్

తన వాటా పొలం ఇవ్వలేదని మనస్తాపంతో ఆత్మహత్య

ఏలూరు క్రైం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : తనకు రావాల్సిన వాటా పొలం ఇవ్వకపోవడంతో మన స్థాపానికి గురై పురుగుమందు తాగి తీవ్ర అస్వస్థతకు గురై ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామానికి చెందిన తానేటి శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు డిగ్రీ చదువుతుండగా రెండవ కుమారుడు 10వ తరగతి చదివి ఖాళీగా ఉంటున్నాడు. శ్రీనివాస్ గతంలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ యాక్సిడెంట్ చేయడంతో అప్పటి నుంచి అతను డ్రైవింగ్ మానేశాడు. అతనిపై భీమవరం కోర్టులో కేసు విచారణ జరుగుతోంది. న్యాయవాదిని పెట్టుకోవడానికి ఫీజు అవసరమై తన చిన్నాన్నను సొమ్ములు అడిగాడు.తనకు రావాల్సిన రెండు కుంచాల (20 సెంట్లు) పొలంపై ఆదాయం ఇవ్వాలని లేదంటే దానిని అమ్మి వేసుకుంటానని చిన్నాన్నను అడిగాడు. ఈనెల 11వ తేదీన కోర్టు వాయిదా ఉంది. కోర్టు వాయిదా నాటికి సొమ్ములు లేవని బాధ పడుతూ జీవితంపై విరక్తితో శనివారం పురుగుమందు తాగాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతనిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా ఆదివారం ఉదయం మృతి చెందాడు. ఈ సంఘటనపై పెరవలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం జరిపించి మృత దేహాన్ని బంధువులకు అప్పగించారు.

దాడి చేసిన కొట్టిన ఇద్దరిపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): జంగారెడ్డిగూడేనికి చెందిన బొబ్బిలి వెంకటేష్, బంటు రాములపై దాడిచేసి, కర్రలతో కొట్టి గాయపరచిన నరేంద్ర, సాయి అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జబీర్ తెలిపారు. పట్టణానికి చెందిన రాము సెంట్రింగ్ పనులు చేస్తుంటాడు. వెంకటేష్ రాము దగ్గర పనిచేస్తున్నాడు. ఆగస్టు 10వ తేదీ ఆదివారం మధ్యాహ్నం వెంకటేశ్ పని ముగించుకుని వెళుతుండగా సాయిబాలాజీ టౌన్‌షిప్ వద్ద నరేంద్ర, సాయి ఆపి కొట్టారు. ఈ విషయాన్ని యజమాని రాముకు ఫోన్‌లో చెప్పడంతో రాము ఘటనా స్థలానికి వచ్చి ఎందుకు కొడుతున్నారని అడిగాడు. దీంతో ఇద్దరిపై వారు కర్రతో కొట్టి దాడి చేశారు.గాయపడిన ఇద్దరినీ స్థానిక ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు బాధితుల నుంచి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి


తణుకు రూరల్, అగస్టు 10 (ఆంధ్రజ్యోతి): తణుకు పైడిపర్రులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. శనివారం పైడిపర్రులో శనివారం ఆర్టీసీ బస్ ఢీకొట్టిన సంఘటనలో గాయపడిన తణుకు రూరల్ మండలం దువ్వ గ్రామానికి చెందిన యార్లగడ్డ రవి (52) తీవ్రంగా గాయపడ్డాడు. తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.



కత్తితో దాడి చేస్తున్న కొడుకు.. రక్తపు మడుగులో తల్లి

తల్లిపై కత్తితో కొడుకు దాడి

కొయ్యలగూడెం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కొయ్యలగూడెం పట్టణంలోని అశోక్‌నగర్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. కొడుకే కన్నతల్లిని అతి కిరాతకంగా తలపై నరికాడు. కొయ్యలగూడెం అశోక్‌నగర్‌లో ఆదివారం మధ్యాహ్నం రోడ్డుపై నడచి వెళుతున్న తల్లిపై ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాడు.. కత్తితో విచక్షణారహితంగా నరకడంతో తీవ్రగాయాలపాలైంది. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న ఆమెను స్థానికులు కొయ్యలగూడెం ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే కొయ్యలగూడెంలో జక్కు నర్సమ్మ కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నది. ఆమె కుమారుడు శివ తాగుడికి బానిసై అప్పులు చేశాడు. తరచూ డబ్బులు కోసం తల్లితో గొడవపడేవాడని శివ సోదరి తెలిపింది. ఆస్తి కోసమే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. దాడికి పాల్పడిన శివ పరారీలో ఉన్నాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆలయాల్లో చోరీలు..ముగ్గురి అరెస్టు

నిడమర్రు , ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): నిడమర్రు పోలీసు స్టేషన్ పరిధిలో జూలై నెల 26న వివిధ ఆలయాల్లో తాళాలు పగుల గొట్టి హుండీ దొంగతనాలకు పాల్పడ్డ ముగ్గురిని ఆదివారం నిడమర్రు సీఐ నక్కా రజనీ కుమార్ అరెస్టు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్తులను అరెస్టు చేశారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం నిడమర్రు మండలంలోని చిన నింద్రకొలను, పెద నింద్ర కొలను గ్రామాల్లోని ఆలయాల్లో జరిగిన దొంగతనాల్లో ఉండి మండలం ఆరేడు గ్రామానికి చెందిన ప్రత్తిపాటి మహిమ కుమార్, గణపవరం మండలం గణపవరం గ్రామానికి చెందిన యంబల జోషి, పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామానికి చెందిన సాలా దుర్గాప్రసా ద్‌లను అరెస్టు చేశారు. వీరి నుంచి బజాజ్ పల్సర్ వాహనంతో పాటు రూ.5,721 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తాడేపల్లిగూడెం కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించారు.

'గోకుల పారిజాత గిరి' ధర్మకర్తల పాలక మండలికి నోటిఫికేషన్



జంగారెడ్డిగూడెం,ఆగస్టు10(ఆంధ్రజ్యోతి):జంగారెడ్డిగూడెం పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థాన ధర్మకర్తల పాలక మండలి నియామకానికి దేవదాయ శాఖ నోటిఫికేషన్ విడుదల చేశామని ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 26వ తేదీ లోపు ఆసక్తి గల వారు ఏలూరు దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని ఈవో తెలిపారు.

'ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేయాలి'

ఉంగుటూరు ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి):నేటినుంచి హర్‌ఘర్ తిరంగా పేరుతో ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగుర వేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్ పిలుపునిచ్చారు. ఆదివారం నారాయణపురంలో నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి ఇంటివద్ద హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మాలతీరాణి జన్మది నోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగరపాటి సత్యనారాయణ, నాలుగు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

తెల్లంవారిగూడెంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



తెల్లంవారిగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న పీవో రాములు నాయక్

బుట్టాయగూడెం, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఆదివారం తెల్లంవారి గూడెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను కేఆర్‌పురం ఐటీడీఏ పీవో కె.రాములు నాయక్ సందర్శించారు. మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థినులు వేసిన ముగ్గులను పరిశీలించి అభినందించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ భావం, దేశభక్తిని పెపొందించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈనెల 13, 14, 15 తేదీల్లో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ఐక్యతను చాటిచెప్పాలని తెలియజేశారు. డీడీ ఎన్.శ్రీవిద్య, ఈఈ టి.లత, ఏటీడబ్ల్యూవో జె.జనార్దన్, ఏఎంవో కె.శిరమయ్య, పాఠశాల హెచ్ఎం మాధవీలత, వార్డెన్ ఉదయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'స్వాతంత్ర్యానంతరం దేశాభివృద్ధి'పై వ్యాసరచన పోటీలు


వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఏలూరు రూరల్,ఆగస్టు10(ఆంధ్రజ్యోతి): హేలాపురి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక విజయ గార్డెన్స్ రోడ్డులోని సంఘ భవనంలో ఆదివారం ఉదయం, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని 'స్వాతంత్ర్యానంతరం భారత దేశ అభివృద్ధి శాస్త్ర సాంకేతిక' అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హేలాపురి బ్రాహ్మణ సేవా సంఘం కల్యాణ మండపంలో బహుమతి ప్రదానం చేస్తామని సేవా సంఘం అధ్యక్షుడు కేవి సీతారామాంజనేయశర్మ తెలిపారు.


అమ్మవారి దేవాలయాలకు వెళ్లిన అంబికా సంస్థల కార్మికులు

టెంపుల్ టూరిజానికి ఆర్టీసీ ప్రాధాన్యం

ఏలూరు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ టెంపుల్ టూరిజానికి అత్యంత ప్రాధానత్య ఇస్తోందని ఏలూరు ప్రజా రవాణాధికారి (డీపీటీవో) షేక్ షబ్నం తెలిపారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేకంగా ఏలూరు డిపో నుంచి మూడు సూపర్ లగ్జరీ బస్సుల్లో ఏలూరులోని అంబికా దర్బార్‌బత్తి సంస్థ కార్మికులు అమ్మవారి దేవాలయాల దర్శనాల కోసం నడిపామన్నారు. ఆయా మాసాల విశిష్టతను బట్టి బస్సులను భక్తుల కోసం నడుపుతున్నామన్నారు. ఈనెల 17వ తేదీన ఆఖరి శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని ఎవరైనా ఆసక్తి ఉంటే సంప్రదించాలన్నారు. శబరిమల అయ్యప్ప స్వామి యాత్రకు బస్సులు బుక్ చేసుకునే గురుస్వాములు ఇప్పటి నుంచే బుక్ చేసుకోవచ్చని వివరించారు. వివరాలకు 93467 67670, 63038 59484 నంబర్లలో సంప్రదించాలన్నారు.

92 మందికి ఆయుర్వేద వైద్య సేవలు


వ్యాధిగ్రస్తులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న నగేష్

ఏలూరుకార్పొరేషన్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): స్థానిక రామకోటి ప్రాంగణంలో లయన్స్ క్లబ్ నాయకులు మానేపల్లి రామారావు ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ బీవీఎం.నగేష్ 92 మందికి ఆరోగ్య వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో సలహాలు, సూచనలు ఇచ్చి జాగ్రత్తలను వివరించారు. వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా మందులు అందజేసి వాడుకునే విధానాన్ని తెలిపారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు

ఏలూరు రూరల్, ఆగస్టు 10, (ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా యూటీఎఫ్ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. యూటీఎఫ్ ఆవిర్భవించి 51 వసంతాలు పూర్తి చేసుకుని 52వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ తేరా ప్రసాద్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధినాయకత్వం ఉద్యమ ఆవశ్యకత వివరించారు. జిల్లా సహ అధ్యక్షురాలు సుధారాణి, జిల్లా కోశాధికారి రంగమోహన్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బంటు మోషన్, జిల్లా కార్యదర్శులు కమల్‌కుమార్, అంజనాదేవి, జిల్లా కౌన్సిలర్లు కేవీ అప్పారావు, షణ్ముఖి, జ్యోతి, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరుచోట్ల కోడి పందేలు, పేకాటపై దాడి

» 15 మంది అరెస్ట్

ద్వారకాతిరుమల/జంగారెడ్డిగూడెం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు చోట్ల కోడి పందేలు, పేకాట స్థావరంపై పోలీసులు ఆదివారం దాడి చేశారు. ద్వారకాతిరుమల మండలం మలసాని కుంటలో కోడి పందేల స్థావరంపై పోలీసులు ఆదివారం రాత్రి దాడి చేశారు. పది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.4770 స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

● జంగారెడ్డిగూడెం జేపీ సెంటర్‌లో పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.4100 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్‌కే. జబీర్ తెలిపారు.

హమ్మయ్య..లైన్ కదిలింది!

(5వ పేజీ తరువాయి)

అనుకూలంగా కేంద్రం స్పంది స్తోంది. రైల్వేశాఖ ఏపీ నుంచి వచ్చే ప్రతిపాదన లకు ఆమోదముద్ర వేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా 12 మార్గాల్లో విస్తరణ, కొత్త మార్గాలకు డీపీఆర్‌లు సమర్పించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఈ లైన్లలో ప్రతిపాదనలకు తీవ్ర కసరత్తే జరిగింది. దానిలో భాగంగానే భద్రాచలం-కొవ్వూరు కొత్త రైల్వే లైనుకు డీపీఆర్ సమర్పించాలని నిర్ణయించి సిద్ధం చేస్తున్నారు. వాస్తవానికి కొత్త రైల్వే లైన్ నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర వాటాలు అనివార్యం. భద్రాచలం- సత్తుపల్లి వరకు రైల్వే మార్గంలో ఇదే జరిగింది. మిగిలిన భాగం కొవ్వూరు వరకు 119 కిలోమీటర్ల నిర్మాణం చేయాల్సి ఉంది. తెలంగాణ ప్రాంతంలో 48.58 కిలో మీటర్లు, ఆంధ్రా ప్రాంతంలో 70.31 కిలో మీటర్ల మేర కొత్త రైల్వే లైను నిర్మించాల్సి ఉంది. ఇప్పటికే సర్వే పూర్తయింది. రకరకా లుగా సాగిన సర్వేల్లో ఆటంకాలన్నింటిని మదింపు చేశారు. సత్తుపల్లి నుంచి అశ్వా రావుపేట, జీలుగుమిల్లి, జంగారెడ్డి గూడెం,పొంగుటూరు, చిన్నాయిగూడెం, దేవరపల్లి మీదుగా కొవ్వూరు వద్ద విశాఖ- విజయవాడ వెళ్లే మార్గంలో కొత్త రైల్వే లైను కలవనుంది. అయితే ఈ ప్రాజెక్టుకు గాను ఇంతకు ముందే అమల్లో ఉన్న రాష్ట్ర వాటా కోసం దక్షిణమధ్య రైల్వే పట్టుబడుతుందా, కొత్త రైల్వే మార్గానికి పూర్తిగా అయ్యే వ్యయం పూర్తిగా కేంద్రం భరిస్తుందా, అనేది త్వరలో తేలనుంది.


కొత్తూరు వద్ద కల్యాణ మండపానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చంటి.. రాజుపోతేపల్లి, దిబ్బగూడెంలో ప్రభుత్వ సంక్షేమ కరపత్రాలను అందజేస్తున్న టీడీపీ నాయకులు

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

» ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరుటూటౌన్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగాప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే చంటి అన్నారు. ఆదివారం కొత్తూరు వద్ద కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. పేదలు మంచి కార్యక్రమాలకు అతి తక్కువ ఖర్చుతో నిర్వహించుకునేందుకు కల్యాణ మండపాలు ఉపయోగపడతాయన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని, పీ4 పథకంతో సమాజంలో ఉన్న పేదరికాన్ని నిర్మూలించడానికి సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మహిళలకు ఆగస్టు 15న ఉచిత బస్సు ప్రారంభిస్తున్నామన్నారు. త్వరలోనే లబ్ధిదారులకు టిడ్కోగృహాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఇడా చైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ పార్థసారథి, టీడీపీ నగర అధ్యక్షుడు చోడే వెంకటరత్నం, కో-ఆప్షన్‌సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, డిప్యూటీ మేయర్ వందనాల దుర్గాభవానిశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

●టి.నరసాపురం : రాజుపోతేపల్లిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇన్‌చార్జి దావులూరి సూర్యనారాయణ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ఆదివారం బీసీ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. నాయకులు అందుగుల గాంధీ, నత్తా నాగరాజు, కలసాని రాము, చిలకా సుబ్బు, అందుగుల వెంకట్ పాల్గొన్నారు.

● ఏలూరు : రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో సంతోషంగా ఉన్నారని నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మోరంపూడి మల్లికార్జునరావు అన్నారు. ఆదివారం లింగపాలెం మండలం లింగపాలెం శివారు దిబ్బగూడెంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందిస్తున్నామని అంతే కాకుండా రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపడుతు న్నామన్నారు. ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, తాగునీరు సరఫరాతో పాటు ఉచిత గ్యాస్ సిలిండర్‌లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచితబస్ హామీలను సీఎం నెరవేరుస్తున్నారన్నారు. తాతిన రాధాకృష్ణ, అసిలేటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.


తిమ్మాపురంలో శ్రీవారి చిత్రపటాన్ని గన్నికి అందిస్తున్న శ్రీనివాసరావు

'సొసైటీల అభివృద్ధికి చైర్మన్‌లు కృషి చేయాలి'

ద్వారకాతిరుమల, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): పదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తూ సొసైటీల అభివృద్ధికి నూతన చైర్మన్‌లు కృషి చేయాలని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురంలో ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్‌గా ఎంపికైన పోలిన శ్రీనివాసరావును ఆయన అభినందించారు. ద్వారకాతిరుమల సొసైటీ ఏర్పడిన నాటి నుంచి తొలిసారి చైర్మన్‌గా తమ గ్రామానికి ఇవ్వడం, సీనియర్ నేత పోలిన శ్రీనివాసరావు ఎంపికవ్వడంతో పలువురు గ్రామస్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గన్నిని ఘనంగా సత్కరించారు. స్వీట్లు పంచుతూ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ నేతలు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, లంకా సత్తిపండు, ఘంటా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, కొయ్యలమూడి రాంబాబు, ఎంపీటీసీ కొయ్యలమూడి సరిత చంటియ్య, మటపర్తి బద్రి పాల్గొన్నారు.

మరో నాలుగు సొసైటీలకు చైర్మన్‌లు వీరే..

జి.కొత్తపల్లికి రేగంటి రాంబాబు, రామన్నగూడెంకు బొబ్బా వెంకట రామారావు, గుణ్ణంపల్లికి అక్కిశెట్టి సుధాకర్, తిరుమలంపాలెంకు మాసిరెడ్డి శ్రీహరిగంగాధరరావు గుండుగొలనుగుంటకు అద్దంకి రామచంద్రశేఖర్ ఎంపికయ్యారు.


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్

గీత కార్మికుల అభివృద్ధే సీఎం ధ్యేయం

» చింతలపూడి ఎమ్మెల్యే రోషన్‌కుమార్

కామవరపుకోట, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి):గీత కార్మికుల అభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయమని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. ఆదివారం రావికంపాడులో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, రావికంపాడు సర్పంచ్ వేముల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ మాట్లాడుతూ బీసీలు అంటేనే తెలుగుదేశం, తెలుగుదేశం అంటేనే బీసీలన్నారు. ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి ఎమ్మెల్యే రోషన్‌కుమార్ పాలాభిషేకం చేశారు. అనంతరం గీత కార్మికులను ఘనంగా సత్కరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఏలూరి హరి, టీడీపీ సీనియర్ నాయకులు కోనేరు సుబ్బారావు, సాయిల సత్యనా రాయణ, పిల్లల శ్రీనివాస్‌యాదవ్, బూసా సత్యనారాయణరెడ్డి, కొప్పెర్ల నాగరాజు, తూటిగుంట దుర్గారావు, మారిశెట్టి బాల చిట్టెమ్మ, డోలా విజయ్, చాణిక్య విజయ్, హనుమంతు పాల్గొన్నారు.

సూర్యనారాయణస్వామికి అభిషేకాలు


అలంకరణలో ధన్వంతరి వైద్య భగవానుడు

ఏలూరుకార్పొరేషన్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : పవరుపేట స్టేషన్ రోడ్డులోని ధన్వంతరి వైద్య భగవానుని ఆలయం వద్ద శ్రావణ ఆదివారం నేపథ్యంలో భక్తులు సామూహికంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అర్చకులు రాళ్ళబండి ఆదినారాయణశర్మ భక్తుల గోత్రనామాలతో అర్చనలు జరిపారు. భక్తులకు రక్షాబంధనాలు కట్టి వనమూలికల తీర్థాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు భజనలు నిర్వహించి సూర్యనమస్కార పూజలు జరిపి సూర్యదేవుని ఉత్సవ విగ్రహాలకు పంచామృతాభిషేకాలు జరిపారు. ఆలయ చైర్మన్ కోరాడ రెడ్డి, భూరాడ పూర్ణచంద్రరావు బృందం భక్తులకు ఏర్పాట్లు చేశారు.


శ్రీవారి అనివేటి మండప ప్రాంతంలో మహిళలు కోలాట ప్రదర్శన

శ్రీవారి సన్నిధిలో ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

ద్వారకాతిరుమల, ఆగస్టు10(ఆంధ్రజ్యోతి): చినవెంకన్న ఆలయ అనివేటి మండప ప్రాంతంలో ఆదివారం మహిళలు, బాలలు నిర్వహించిన కోలాట ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. ఏలూరు సమీపంలోని దొండపాడుకు చెందిన సాయిబాలాజీ కోలాటబృందం బాలలు, మహిళలు ముందుగా సంప్రదాయ దుస్తులు ధరించి క్షేత్రానికి వచ్చి కోలాటాలు జరుపుతూ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆ తరువాత పలు దేవతామూర్తులను కీర్తిస్తూ వారు నిర్వహించిన కోలాట ప్రదర్శనతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మికత శోభిల్లింది.

క్రీడలతో మానసిక ప్రశాంతత : సీఐ


వాలీబాల్ పోటీలను ప్రారంభించిన సీఐ క్రాంతికుమార్

ఏలూరు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను కలిగిస్తాయని చింతలపూడి సీఐ క్రాంతికుమార్ అన్నారు. లింగపాలెం మండలంలోని సుందరరావుపేట గ్రామంలో దేవరపల్లి విఘ్నేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన ధర్మాజీగూడెం ఎస్ఐ కె.వెంకన్నతో కలిసి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను, ఆరోగ్యాన్ని కలిగిస్తాయని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. పోటీలలో చింతలపూడి, కొండలరావుపాలెం క్రీడాకారులతో పాటు దేవరపల్లి విఘ్నేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి తంబికుమార్ పాల్గొన్నారు.

'మత్తు పదార్థాలతో రూ.రెండు వందల కోట్ల వ్యాపారం'


మాట్లాడుతున్న మహమ్మద్ రఫీఖ్

ఏలూరురూరల్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం దేశంలో ఏడాదికి రెండు లక్షల ఎనభై వేల మంది చనిపోతున్నారని, మత్తుపదార్థాల ద్వారా ఏడాదికి రెండు వందల కోట్ల వ్యాపారం జరుగుతుందని జమాతే ఇస్లామీ హింద్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీఖ్ అన్నారు. ఏలూరు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏలూరు బీడీ కాలనీలోని మసీదులో మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దేశంలో యువత మత్తుపదార్థాలకు బానిసలవుతారో ఆ దేశం నాశనమవుతుందన్నారు. ఇతర ప్రాంతాలలో మత్తురహిత గ్రామాలను ఆదర్శంగా తీసుకుని ఏలూరు నగరాన్ని మత్తు రహిత నగరంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. మహమ్మద్ రఫీఖ్, జేఏసీ కన్వీనర్ ఇలియాజ్, కో-కన్వీనర్ అజీజ్ ప్రసంగించారు.

ఆధ్యాత్మికం


పెదపాడులో గంగానమ్మ.. దెందులూరులో అన్నదానం.. లక్ష్మీపురంలో వినాయకుడిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే చింతమనేని

పెదపాడులో ఘనంగా గంగానమ్మ జాతర

పెదపాడు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): పెదపాడులో ఆదివారం గంగానమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. పెదపాడు కోదండ రామాలయం నుంచి అమ్మవారిని కావిడిలో ఉంచి డప్పు వాయిద్యాలు, యువకుల కేరింతల నడుమ గ్రామంలో ఊ రేగింపు నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమ, వేపాకులతో కూడిన నీళ్లను బిందెలతో అమ్మవారికి పోశారు. గంగానమ్మ దేవాలయం వద్ద అమ్మవారిని అలకరించి భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

● దెందులూరు : దెందులూరు ఇంద్రవనం వీధిలో వున్న అభయ అంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు. దెందులూరు గ్రామ ప్రముఖులు, తణుకు ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ మోటపర్తి రాజా, రాజేశ్వరి, సంపంగి అప్పారావు దంపతులు, సుగ్గిశెట్టి నూకరాజు పద్మశ్రీ దంపతులు, గ్రామస్థులు పూజలు నిర్వహించారు. చల్లచింతల పూడికి చెందిన భజన బృందం ఆధ్వర్యంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు అనంతరం నిర్వహించిన భారీ అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు.

● భీమడోలు:భీమడోలు శివాలయం సెంటర్‌లో వున్న శ్రీకృష్ణ నూతన ఆలయం విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. భీమడోలు పరిసర ప్రాంతాల భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

●బుట్టాయగూడెం:బుట్టాయగూడెం మండలం చింతలగూడెంలో శ్రీచెవిటి ముసల మ్మ అమ్మవారికి శ్రావణమాసం మూడో ఆదివారం సందర్భంగా గ్రామస్థులు చీర, పసుపు కుంకుమలతో సారె సమర్పించారు. ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలతో అన్న సమారాధన నిర్వహించారు. గ్రామపెద్దలు గ్రామస్థులు పాల్గొన్నారు.

● దెందులూరు : పెదవేగి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో శ్రీవినాయక విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఆదివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మేకా కనకరాజు, గ్రామస్థుల ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు విగ్రహ ప్రతిష్ఠలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం చింతమనేని సర్పంచ్ మేక కనకరాజుతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వంచారు.పెదవేగి సొసైటి చైర్మన్ తాతా సత్యనారాయణ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

శ్రీవారి ఆలయంలో టోల్‌గేట్ కాంట్రాక్టరుకు నోటీసు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ద్వారకాతిరుమల, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో వాహనదారుల 'టోల్‌గేట్ రుసుం పెంచి వసూళ్లు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి ఆలయ అధికారులు ఆదివారం స్పందించారు. కాంట్రాక్టుదారునికి ఆలయ ఈవో ఎన్వీ సత్యనారాయణమూర్తి ఆదివారం సంజాయిషీ నోటీసు జారీ చేశారు. మూడు రోజుల్లో సరైన వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.

'కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

ఏలూరుకార్పొరేషన్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): పామాయిల్ కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని, ఎటువంటి రాయితీలు లేకపోవడంతో వారి జీవనం నల్లేరుపై నత్తనడకగా ఉందన్నారు. వ్యవసాయ కార్మికులు, పామాయిల్ కార్మికుల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేయాలని, భద్రత కల్పించాలని కోరారు. పలు గ్రామాలకు చెందిన వ్యవసాయ కార్మికులు, పామాయిల్ కార్మికులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులకు ఉచిత కరెంటుపై హర్షం

కొయ్యలగూడెం, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు ప్రభుత్వ ఉచిత కరెంటు నిర్ణయంపై టీడీపీ మండల అధ్యక్షుడు పారేపల్లి నరేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం నాయీ బ్రాహ్మణులు నరేశ్‌కు కృతజ్ఞత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. బీజేపీ నాయకుడు ఏసు, సీతారామ్, గంగాధరం, రామారావు, సత్తిపండు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

ఏలూరు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ధర్మాజీగూడెం ఎస్ఐ కె.వెంకన్న అన్నారు. ఆదివారం లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు భద్రతా సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను దగ్గర ఉంచుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకూడదని చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీలలో సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉంగుటూరు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): నారాయణపురం సబ్ స్టేషన్ పరిధిలో పనుల నిమిత్తం సోమవారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు రాచూరు, రావులపర్రు, సీతారాంపురం గ్రామాలకు కరెంట్ నిలుపుదల చేస్తామని అధికారులు తెలిపారు.యర్రమళ్ల సబ్ స్టేషన్ పరిధిలోని నాచుగుంట, కొత్తగూడెం గ్రామాలకు మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు కరెంట్ సరఫరా నిలుపుదల చేస్తామని అధికారు తెలిపారు.

● జీలుగుమిల్లి : దర్భగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మెయింటినెన్స్ పనుల్లో భాగంగా సోమవారం సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు జంగారెడ్డిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్‌అహ్మద్‌ఖాన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పండువారిగూడెం, మడకంవారిగూడెం, కొత్తపండువారిగూడెం గ్రామాల్లో సరఫరా నిలుపుదల చేస్తామన్నారు.

నూజివీడులో తేలికపాటి వర్షం

నూజివీడు టౌన్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): నూజివీడు డివిజన్‌లో శనివారం రాత్రి నుంచి తేలికపాటి వర్షం నమోదైంది. నూజివీడు మండలంలో 14.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, ముసునూరు మండలంలో 8.2, ఆగిరిపల్లిలో 5.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. చింతలపూడి, లింగపాలెం, చాట్రాయి మండలాల్లో ఎటువంటి వర్షపాతం నమోదు కాలేదు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మండవల్లి, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్‌వీఎస్ బాప్పురావు, జిల్లా కన్వీనర్ టి అప్పారావు పేర్కొన్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐక్యవేదిక మండవల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండవల్లి గ్రంథాలయంలో మొక్కలను నాటారు. హర్ ఘర్ తిరంగాలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

»విద్యుత్ లైన్‌లోకి చెట్టు కొమ్మలు » పట్టించుకోని సిబ్బంది



ముసునూరు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని అక్కిరెడ్డిగూడెం గ్రామ సచివాలయం సమీపంలో ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్, ఎల్టీ కేబుల్ తీగల్లోకి చెట్టు కొమ్మలు చొచ్చుకుపోయాయి. కొంచెం గాలి వీస్తే చాలు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాటు వీధి దీపాలు సైతం షార్ట్ అయి కాలిపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రతిరోజూ సాయంత్రం గ్రామంలో మరమ్మతుల నిమిత్తం గంటల తరబడి విద్యుత్‌ను కట్ చేస్తున్నారే తప్ప ప్రమాదకరంగా ఉన్న ఈ చెట్టు కొమ్మలను మాత్రం ట్రాన్స్‌కో సిబ్బంది తొలగించేందుకు నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగితే తప్ప వీటిని తొలగించరా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా చెట్టు కొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

పశువులనూ పీక్కు తింటున్నాయి..



చాట్రాయిలో సంచరిస్తున్న కుక్కల మంద

»ప్రతిరోజూ పీహెచ్‌సీలకు కుక్కకాటు బాధితులు
»వాహనాలపై వెళ్లేవారినీ తరుముతుండడంతో ప్రమాదాలు
»కుక్కల స్వైర విహారంతో గ్రామస్థుల గగ్గోలు
»అదుపులోకి తరమాలని వినతి

చాట్రాయి, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): మండలంలో కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగి రేయింబవళ్ళు స్వైర విహారం చేస్తుండటంతో ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ప్రతి వీధిలోను, వ్యవసాయ భూముల్లో, రహదారుల వెంట కుక్కలు మంద సంచరిస్తూ మనుషులు, పశువులు, మేకలు, గొర్రెలపై దాడులకు తెగబడుతున్నాయి. రాత్రి సమయాల్లో కుక్కల మంద వీధుల్లో తిష్ట వేసి దారిన వెళ్ళే ద్విచక్ర వాహనాల వెంటపడుతుండటంతో వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు. కోళ్ళ ఫారాలు, చికెన్ సెంటర్‌ల నుంచి వచ్చే వ్యర్థాలను గ్రామ శివార్లలో పారబోస్తుండటంతో వాటిని తిన్న కుక్కలు బలిష్టంగా తయారై దాడులకు తెగబడుతున్నాయి. మేకలు గొర్రెల దొడ్లపై దాడులు చేసి పదుల సంఖ్యలో జీవాలను చంపివేస్తుండటంతో వాటి పోషకులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆవులు, పశువుల దొడ్లపై కూడా దాడిచేసి దూడల శరీర భాగాలు తినివేస్తున్నాయి. కుక్కలు ఎప్పుడు వచ్చి దాడి చేస్తాయో అని పశువులు, గొర్రెలు, మేకల పోషకులు కంటి మీద కునుకు లేకుండా కాపలా కాస్తున్నారు. నెల క్రితం బూరుగుగూడెంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి ఆరుగురిని గాయపర్చటమే కాక కనపడిన పశువులను, కుక్కలను కరిచింది. చాట్రాయి పీహెచ్‌సీకి నిత్యం ఏదో గ్రామం నుంచి కుక్కకాటు బాధితులు చికిత్స కోసం వస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కుక్కలను పట్టించి దూర ప్రాంతాలలో అదుపులకు తరలించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ప్రైవేట్ ల్యాబ్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా లవకుమార్



నూజివీడు టౌన్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ల్యాబ్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లవకుమార్ ఎన్నికయ్యారు. నూజివీడు రమ డయాగ్నస్టిక్, డిజిటల్ ఎక్స్‌రే అధినేత అయిన కంచర్ల లవకుమార్‌ను అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నుకోవడంపై నూజివీడు పట్టణానికి చెందిన ప్రముఖులు, సామాజిక వేత్తలు అభినందనలు తెలిపారు. ఈయన గత మున్సిపల్ పాలకవర్గంలో కౌన్సిలర్‌గా పనిచేశారు.

'నేడు సీఎం చిత్రపటానికి పాలాభిషేకంలో పాల్గొనండి'

చాట్రాయి, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): గౌడ, కల్లుగీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ అమలు చేసినందుకు కృతజ్ఞతగా, నూజివీడు ఆర్టీసీ బస్టాండ్ సమీపాన గల గౌతు లచ్చన్న విగ్రహం వద్ద సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేయనున్నట్లు మండల గౌడ సంఘం అధ్యక్షుడు పాసగళ్ళ కోటేశ్వరరావు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే పాలాభిషేకానికి గౌడ కులస్థులు, కల్లు గీత కార్మికులు తరలివచ్చి విజయవంతం చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

చాట్రాయి, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): కృష్ణామిల్క్ యూనియన్‌కు అనుబంధంగా ఉన్న మండలంలోని బీమరగూడెం పాల సహకార సంఘంలో ఆదివారం పాడి రైతులకు రూ. 3 లక్షల బోనస్‌ను సంఘాధ్యక్షుడు, యూనియన్ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు పంపిణీ చేశారు. 2025-26 సంవత్సరానికి మొదటి విడత బోనస్‌ను పంపిణీ చేసినట్లు, కృష్ణామిల్క్ యూనియన్ వచ్చిన లాభాలను రైతులకే పంచుతున్నది, రైతులందరూ కృష్ణామిల్క్ యూనియన్ పాల కేంద్రాలకు పాలుపోసి ప్రయోజనాలు పొందాలని కోరారు. వేతన కార్యదర్శి పోతోపు రాంబాబు రైతులు పాల్గొన్నారు.

సాయి ప్రియకు ఉత్తమ సైకాలజిస్ట్ అవార్డు



కిరణ్ బేడీ నుంచి అవార్డు అందుకుంటున్న సాయి ప్రియ

ఆగిరిపల్లి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనసానపల్లికి చెందిన పేట సాయి ప్రియ ఉత్తమ సైకాలజిస్ట్ అవార్డును అందుకున్నారు. మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి తన మానసిక విశ్లేషణతో వారి జీవితంలో సానుకూల దృక్పథం తీసుకు వచ్చినందుకు గాను హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన ఎక్సెల్లా ఉమెన్ కాన్క్లేవ్-2025 కార్యక్రమంలో పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ కిరణ్ బేడీ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.

ట్యాంకర్‌తో 'దేశం' నాయకుల నీటి సరఫరా



చాట్రాయి, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని నరసింహరావుపాలెం శివారు నీ.గుడిపాడు బీసీ కాలనీలో రక్షిత మంచినీటి పథకం ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి నీటి ఎద్దడితో ప్రజలు అల్లాడుతున్నారు. దీంతో స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు కల్లా నాగ దుర్గారావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కాటూరి సీమోను సొంత ఖర్చుతో ట్యాంకర్ ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సరఫరా చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు పూర్తయ్యే వరకు నీటి సరఫరా చేయనున్నారు. తమ నీటి ఇబ్బందులు గమనించి తక్షణం స్పందించిన నాయకులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



మాదుగుల పూర్ణచంద్రరావుకు అవార్డు

ముదినేపల్లి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాదుగుల పూర్ణచంద్రరావుకు తెలంగాణా హ్యూమన్ రైట్స్, పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ సంస్థ ఆధ్యాత్మిక సేవా పురస్కార్ అందజేసింది. ఆదివారం హైదరాబాద్‌లో పూర్ణచంద్రరావుకు సంస్థ తరపున తెలంగాణా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కొంపల్లి సత్యనారాయణ, స్వర్గీని దేవాలయ ఫౌండర్ మానేపల్లి రామారావు ఈ పురస్కారాన్ని అందించి సత్కరించారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను నిర్వహించటం, దేవస్థానాల్లో భక్తి కార్యక్రమాలను పెంపొందించటంలో పూర్ణచంద్రరావు చేస్తున్న కృషిని గుర్తించి సంస్థ ఈ అవార్డును ఇచ్చింది.



శ్రీశ్యామలాంబకు రజత సింహ వాహనం

కైకలూరు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): కైకలూరు శ్రీశ్యామలాంబ అమ్మవారికి శ్రావణమాసోత్సవాలను పురస్కరించుకొని రజత సింహ వాహనాన్ని ఏలూరుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పిచ్చిక నాగేశ్వరరావు ప్రధాన దాతగా కైకలూరుకు చెందిన పిచ్చిక వంశీయుల సహకారంతో అందజేశారు. ఆదివారం ఆలయ అధికారి వీఎస్‌కే శేఖర్‌కు 4.085 కేజీల వెండితో తయారు చేసిన రజత సింహ వాహనాన్ని అందించారు. ఈ సందర్భంగా న్యాయవాది పిచ్చిక పవన్‌కాంత్ ఇంటి నుంచి రజత సింహవాహనాన్ని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు విశేషపూజలను నిర్వహించారు. అమ్మవారి అలంకారాల సమయంలో సింహవాహనాన్ని వినియోగిస్తారని తెలిపారు. పిచ్చిక వంశీయులు, భక్తులు పాల్గొన్నారు.

వెలమ సంఘం వైస్ చైర్మన్‌గా కోకా శ్రీనివాస్



శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న సంఘ నాయకులు


కలిదిండి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్‌గా కొండంగి గ్రామానికి చెందిన కోకా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలమల సంక్షేమంతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. శ్రీనివాస్‌ను కలిదిండి మండల సంఘం అధ్యక్షుడు అక్కుల వెంకటాచలం, మాజీ రాష్ట్ర వైస్ చైర్మన్ దుగ్గిరాల రంగారావు, సంఘ నాయకులు సత్కరించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	105, 113, 124
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210
నెక్ కోడి గుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.475	



పేపర్లపై కాదు బుక్‌లెట్‌లోనే రాయాలి



బుక్‌లెట్‌లు

నేటి నుంచి ఎఫ్ఏ, ఎస్ఏ పరీక్షలు

ముసునూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నేటి నుండి జరిగే ఎఫ్ఏ, ఎస్ఏ పరీక్షలను బుక్‌లెట్ ద్వారా నిర్వహణ చేయనున్నట్లు ప్రభుత్వం వినూత్న విధానానికి శ్రీకారం చుట్టిందని రమణక్కపేట ప్రధానోపాధ్యాయుడు పీవీఎస్ రామబ్రహ్మేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు పరీక్షలు పేపర్లపై జరిగాయని, అయితే ప్రభుత్వం నేటి నుంచి జరిగే ఎఫ్ఏ-1 పరీక్షలను సబ్జెక్టుల వారిగా 72 పేజీల బుక్‌లెట్‌లో రాసేలా రూపొందించిందన్నారు. దీని వల్ల విద్యార్థి అభ్యసనా సామర్థ్యాలను ప్రతి పరీక్షకు అంచనా వేయడంతోపాటు సంవత్సరంలో ఎలాంటి మార్పు సాధించారో వెల్లడించుకోవచ్చనే ఉద్దేశంతో ఈ కొత్త విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. వీటిలో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు, వ్యాసరూప ప్రశ్నలు, గతితానికి సంబంధించిన గ్రాఫ్‌లు, సోషల్‌కు సంబంధించిన మ్యాప్‌లు కూడా ఉంటాయన్నారు. విద్యార్థులు పరీక్షలు రాసిన బుక్‌లెట్‌ను దిద్దాక, వాటిని విద్యార్థులకు చూపించి, ఉపాధ్యాయుల వద్దనే ఉంచుతారని వివరించారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



కొరుకొల్లులో కరపత్రాల పంపిణీ

కలిదిండి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యమని నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి నున్న సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం కొరుకొల్లులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం 'స్త్రీ శక్తి' అమలవుతుందన్నారు. పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి నల్లిబోయిన భోగేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శులు వలవల రాజేష్, గూడూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు



మాట్లాడుతున్న డీసీ వైస్ చైర్మన్ పేర్నీడు, నీటి సంఘాల అధ్యక్షులు

ముదినేపల్లి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కృష్ణా తూర్పు డెల్టా శివారు ఆయకట్టు భూములకు సరిపడా సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ముదినేపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ హనుమార పేర్నీడు, దాకరం నీటి సంఘం అధ్యక్షుడు తలారి రామకృష్ణ, పెరికెగూడెం నీటి సంఘం అధ్యక్షుడు మెలికె రాంబాబు తెలిపారు. పోలీరాజ్ కెనాల్ కింద కూడా ముదినేపల్లి, మండవల్లి, కైకలూరు మండలాల శివారు భూముల్లో వెదజల్లిన వరి పైరు, వరి నాట్లకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఎప్పటికప్పుడు అధికారులకు సూచిస్తున్నారని ఆదివారం వారు విలేకరులకు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ఇరిగేషన్ వ్యవస్థను నిర్లక్ష్యం చేయటం వల్ల ప్రధాన పంట కాల్వలు, బ్రాంచి కాల్వలు పూడుకుపోయాయని విమర్శించారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, నీటి సంఘాల అధ్యక్షులు బ్రాంచి కాల్వల్లో డెక్క, తూడు తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొని తెలిపారు. రైతులు కూడా పంట బోదెల పూడికతీత పనులు నిర్వహించుకుంటే నీరు సకాలంలో పొలాలకు చేరుతుందన్నారు.

'భూ పోరాట యోధుడు నాగభూషణరావు'



దాసరి నాగభూషణరావుకు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

నూజివీడు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి, మాజీ ఎంపీ దాసరి నాగభూషణరావు శత జయంతిని నూజివీడు అమర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. సీపీఐ నాయకుడు కొమ్మన నాగేశ్వరరావు మాట్లాడుతూ జమీందారి భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో 30 వేల ఎకరాలు పేదలకు పంపిణీ చేసే దిశగా ఆయన భూ పోరాట ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. నియోజకవర్గంలో ఎంపీ నిధుల నుంచి పాఠశాలలు, సామాజిక భవనాలకు, సీసీ రోడ్ల నిర్మాణానికి ఖర్చు పెట్టడమే కాక తన యావదాస్తిని పార్టీకి విరాళంగా ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ, పట్టణ కార్యదర్శి సీహెచ్ పుల్లారావు, వెంపటి మోహన్, ప్రజా సంఘాల నాయకులు కృష్ణప్రసాద్, రామ్మూర్తి, వాకా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు అలవాటుపడితే జీవితాలు చిత్తే..



ర్యాలీని నిర్వహిస్తున్న దృశ్యం

ఎక్సైజ్ శాఖ అవగాహన ర్యాలీ

నూజివీడు టౌన్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మత్తుపదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని, నూజివీడు ఎక్సైజ్ ఎస్సైలు ఎం.ప్రసాద్, ఇ.గురవతిలన్నారు. నూజివీడు పట్టణంలో మత్తుపదార్థాలు, వ్యసన నిర్మూలన విముక్తి అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల అనేక దుష్ప్రభావాలతో పాటు కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయన్నారు. ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

హమ్మయ్య.. లైన్ కదిలింది!

(5వ పేజీ తరువాయి)

అనుకూలంగా కేంద్రం స్పందిస్తోంది. రైల్వేశాఖ ఏపీ నుంచి వచ్చే ప్రతిపాదన లకు ఆమోదముద్ర వేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా 12 మార్గాల్లో విస్తరణ, కొత్త మార్గాలకు డీపీఆర్‌లు సమర్పించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఈ లైన్లలో ప్రతిపాదనలకు తీవ్ర కసరత్తే జరిగింది. దానిలో భాగం గానే భద్రాచలం-కొవ్వూరు కొత్త రైల్వే లైనుకు డీపీఆర్ సమర్పించాలని నిర్ణ యించి నిధుల చేస్తున్నారు. ఈ ప్రాంత వాస్తవానికి కొత్త రైల్వే లైన్ నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర వాటాల అవసరం. భద్రాచలం- సత్తుపల్లి వరకు రైల్వే మార్గంలో ఇదే జరిగింది. మిగిలిన భాగం కొవ్వూరు వరకు 119 కిలోమీటర్ల నిర్మాణం చేయాల్సి ఉంది. తెలంగాణ ప్రాంతంలో 48.58 కిలో మీటర్లు, ఆంధ్రా ప్రాంతంలో 70.31 కిలో మీటర్ల మేర కొత్త రైల్వే లైను నిర్మించాల్సి ఉంది. ఇప్పటికే సర్వే పూర్తయింది. రకరకా లుగా సాగిన సర్వేల్లో ఆటంకాలన్నింటిని అధిగమించి మరింది. సత్తుపల్లి నుంచి అశ్వా రావుపేట, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెంపొంగుటూరు, చిన్నాయిగూడెం, దేవరపల్లి మీదుగా కొవ్వూరు వద్ద విజ్జా- విజయవాడ వైపే మార్గంలో కొత్త రైల్వే లైను కలవనుంది. అయితే ఈ ప్రాజెక్టుకు గాను ఇంతకు ముందే అమల్లో ఉన్న రాష్ట్ర వాటా కోసం దక్షిణమధ్య రైల్వే పట్టుబడుతుండగా, కొత్త రైల్వే మార్గానికి పూర్తిగా అయ్యే వ్యయం పూర్తిగా కేంద్రం భరిస్తుందా, అనేది త్వరలో తేలనుంది.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి అభిషేకాలు

ముదినేపల్లి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు పుట్టలో పాలు పోసి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు, అభిషేకాలు జరిపారు. దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ రుద్రరాజు గంగాభీదేవి పర్యవేక్షణలో అర్చకులు తోలేటి వీరభద్ర శర్మ, రుద్రపాక బాలగంగాధర తిలక్ పూజలు నిర్వహించారు. మహిళలు పాల పొంగళ్లతో తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.

రహదారిపై కూలిన వృక్షం

ముదినేపల్లి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి- భీమవరం ప్రధాన రహదారిలో బొమ్మినంపాడు వద్ద ఆదివారం భారీ వృక్షం నేలకొరిగింది. విద్యుత్‌లైన్లు తెగిపోయి స్తంభాలు ఒరిగిపోవడంతో సరఫరా నిలిచి పోయింది. సుమారు రెండు గంటలపాటు వాహనాల రాకపోకలు నిలిచిపో యాయి. సమాచారం తెలుసుకున్న ముదినేపల్లి ఎస్ఐ వీరభద్రరావు తన సిబ్బందితో చేరుకుని స్థానికుల సహకారంతో చెట్టును పూర్తిగా తొలగించారు. విద్యుత్ సరఫరా మాత్రం పునరుద్ధరించలేదు.

విద్యార్థి మృతిపై కేసు నమోదు

ముదినేపల్లి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లిలో విద్యుత్ షాక్ గురై శనివారం సాయంత్రం మెండెం ఏసురాజు అనే విద్యార్థి మృతిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ముదినేపల్లిలోని వైఎస్ఆర్ కాలనీలో మెండెం తిరుపతమ్మ పని చేస్తుండగా, శనివారం పాఠశాలకు సెలవు కావడంతో తల్లి పనికి వెళ్లిన ఇంటికి ఏసురాజు వెళ్లాడు. ఇంటి ఆవరణలోని వాటర్ మోటారుకు సంబంధించిన వైర్లను తప్పుతుండగా షాక్‌కు గురై ఏసురాజు అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై విద్యార్థి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం ఏసురాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హెడ్‌కానిస్టేబుల్ శంకరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న ఆంజనేయులుకు ఇద్దరు కుమారులు కాగా మరణించిన ఏసురాజు పెద్ద కుమారుడు. ఆదివారం ఉదయం ఆ విద్యార్థి మృత దేహం వద్ద తల్లి దండ్రులతో పాటు ఏసురాజు తోటి విద్యార్థుల రోదనలు చూపరులను కలచివేశాయి. ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ ఏసురాజు మృతదేహానికి నివాళులర్పించి ఆంజనేయులును ఓదార్చారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కోడిపందేల శిబిరాలపై దాడులు

నూజివీడు టౌన్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): నూజివీడు మండలం రావిచర్లలో కోడిపందేల శిబిరాలపై రూరల్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ నేతృత్వంలో పోలీసులు రావిచర్లలో దాడులు చేసి కోడిపందేలు నిర్వహిస్తున్న ఏడుగురు ఆదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.24 వేలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

చాట్రాయి, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని పర్వతాపురంలో ఆదివారం పేకాట శిబిరంపై దాడి చేసి ముగ్గురు జూదరులను అదుపులోకి తీసుకుని, రూ. 8,750 స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే పేకాట, కోడిపందాలు ఇతర జూద క్రీడల గురించి ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.


ఏబీవీపీలో పనిచేయలేదన్న బాధ ఉంది



కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

భీమవరం రూరల్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి):ఏబీవీపీ కేవలం విద్యార్థి సంఘం మాత్రమే కాదు. జాతి నిర్మాణానికి కృషి చేసే గొప్ప సంస్థ అని, ఏబీవీపీలో శిక్షణ పొంది, క్రమశిక్షణతో అనేకమంది కేంద్ర మంత్రులుగా, పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా, ఉన్నత పదవుల్లో ఉన్నారని, విద్యార్థి దశలో ఏబీవీపీలో పనిచేయలేదనే బాధ ఇప్పటికీ ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో భీమవరంలో రెండు రోజులు జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరై వర్మ పరిషత్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసే సమయంలో ఏబీవీపీ కార్యకర్తలతో కలిసి పలు సందర్భాల్లో యువకులు, విద్యార్థుల సమ స్యల పరిష్కారానికి పనిచేశానన్నారు. అమిత్ షా, అరుణ్ జైట్లీ వంటి వారు కూడా ఏబీవీపీ నుంచే వచ్చారని గుర్తుచేశారు. అఖిల భారత మహా సంఘటన మంత్రి బాలకృష్ణ, జాతీయ కార్యదర్శి శ్రావణ రాజ్, దక్షిణ మధ్య క్షేత్రాల సంఘటన మంత్రి శివకుమార్, సంఘటన కార్యదర్శి సుమన్, సహ సంఘటన కార్యదర్శి సుబ్బారావు, మురళీ కృష్ణంరాజు 250 మందికి పైగా ఏబీవీపీ నాయ కులు హాజరయ్యారు.

గంగానమ్మ జాతర



ముసునూరులో

ముసునూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ముసునూరు గ్రామ దేవత గంగానమ్మ జాతరను ఆదివారం వైభవంగా నిర్వహించారు. గంగానమ్మకు, దేవర చెరువు కట్టపై ఉన్న జల గంగానమ్మకు 101 బిందెలతో జలాభిషేకాన్ని నిర్వహించారు. అన్నసమారాధనకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మేళతాళాలతో జాతరను ఘనంగా జరిపి, సమృద్ధిగా వర్షాలు కురిసి, గ్రామం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని గ్రామ పెద్దలు, మహిళలు అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

కైకలూరు: కైకలూరు వెలమపేట గంగానమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించగా భక్తులు ఇంటింటా హారతులిచ్చారు. మహిళలు పాలపొంగళ్లను నైవేద్యంగా సమర్పించగా పలువురు మొక్కుబడులను చెల్లించుకున్నారు. యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ముదినేపల్లి: ముదినేపల్లిలో రజక సంఘం ఆధ్వర్యంలో గంగానమ్మ జాతర కోలాహలంగా జరిగింది. మేళతాళాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామస్థులు జాతరలో పాల్గొని అమ్మవారికి తమ మొక్కులను తీర్చుకున్నారు.

మండవల్లి: భైరవపట్నం, ఉనికిలి గ్రామాల్లో మంగళం గంగానమ్మ జాతర నిర్వహించారు. వెంపేట అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతర ఘనంగా జరిగింది.

చాట్రాయి: చాట్రాయిలో గ్రామదేవత ముత్యాలమ్మ జాతర గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక దీపాలదిబ్బలో దిబ్బపై కొలువైన ముత్యాలమ్మ వారికి భక్తులు పాల పొంగళ్ళు వచ్చి పసుపు కుంకుమలు సమర్పించి పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు.



మండవల్లి గంగానమ్మ జాతరలో శక్తి వేషధారణలు

తాగుడుకు డబ్బివ్వలేదని తల్లిపై కత్తితో దాడి

కొయ్యలగూడెం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కొయ్యలగూడెం పట్టణంలోని అశోక్‌నగర్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. కొడుకే కన్నతల్లిని అతి కిరాతకంగా తలపై నరికాడు. కొయ్యలగూడెం అశోక్‌నగర్‌లో ఆదివారం మధ్యాహ్నం రోడ్డుపై నడచి వెళుతున్న తల్లిపై ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాడు. కత్తితో విచక్షణారహితంగా నరకడంతో తీవ్రగాయాలపాలైంది. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడు తున్న ఆమెను స్థానికులు కొయ్యలగూడెం ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే కొయ్యలగూడెంలో జక్కు నర్సమ్మ కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవనిస్తుంది. ఆమె కుమారుడు శివ తాగుడికి బానిసై అప్పులు చేశాడు. తరచూ డబ్బులు కోసం తల్లితో గొడవపడేవాడని శివ సోదరి తెలిపింది. ఆస్తి కోసమే ఈ ఘాతుకానికి పాల్పడినట్టు స్థానికులు తెలిపారు. దాడికి పాల్పడిన శివ పరారీలో ఉన్నాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.